Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ప్రజాభూమి **కావలెను** ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఉమ్మడి 13 జిల్లాలలో 5 జిల్లాలకు RNI అనుమతి కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి , ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు బ్యూరో ఇంచార్జ్ లు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి

చీఫ్ ఎడిటర్

95021 16677

విజయవాడ Vijayawada

| సంపుటి:14 | సంచిక:84 | బుధవారం | ఆగష్టు 06, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ |
|---|---|---|---|---|---|---|
| Vol.No.14 | Issue No.84 | Wednesday | 06 August 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# పార్థ పాత్రికేయులకు పునర్జన్మ నివ్వరా..!?



పతనమైపోతుంది పత్రికా వ్యవస్థ..
అక్రిడేషనే అపర సంజీవిని చేశారు
కొందరు అభాగ్యులు...
ఆ అపర సంజీవిని కొందరికే
కాకుండా అందరికి ఇవ్వండి..
అన్ని అర్హతలు ఉంటేనే అనుమతిం
చండి పార్థ...
ఆ కొందరి మాటలతో అందరిని
దూరం చేసుకోవద్దు..
నేడు నాయకుడన్న వారంతా
నాటకీయలే అయ్యారు...
యూనియన్ల ముసుగులో
లొసుగులెన్నో ఉన్నాయి...
ఆ లొసుగులోకి వెళితే అంతా లోపే
భూయిష్టమే...

చంద్రన్న చచ్చిబోతున్న వారికి జీవం
పోయన్నా..
లోకేషన్నా లోకోత్తర ధర్మాన్ని
చూడన్నా..
వీలయితే రక్షించన్నా
సంరక్షించన్నా...
తప్పులుంటే
శిక్షించండన్నా...తప్పుడు మాటలకు
తల ఊపొద్దన్నా...
ఎంప్యానెల్మెంట్ ఉంటే
ఒకలా..లేకుంటే ఒకలా ఎందుకన్నా..
కత్తి ఇచ్చి యుద్ధం మాతోనే
చేయంచొద్దన్నా...
యుద్ధంలో ఎవరు ఓడిన ఎవరికి
లాభం లేదన్నా..
అంతిమంగా అందరి సంక్షేమం

కోసం ఆలోచన చేయండన్నా...
పనికిమాలిన ధర్మం కోసం పరువు
తీస్తున్నారు..
ఖాకీల దగ్గర వెళ్లి కీచులాటలాడుతు
న్నారు..
కలెక్టరేర్ల దగ్గర గావు కేకలు పెట్టె
పరిస్థితి ఉంటుంటే..
సంఘాల ముసుగులో సన్నాసి
పనులు చేస్తున్నారు..
ఆనాటి ప్రభుత్వ ఆలోచన వద్దన్నా...
ఈనాటి ప్రభుత్వంలో ఇవ్వవలసినవి
ఇవ్వండన్నా..
ఇంతకంటే విన్నవించుకోలేమన్నా..
ఇక మీ విజ్ఞతే..మా అందరి
అవిజ్ఞాలను తొలగిస్తుందని..?
ఏమిటీలా.. ఎందుకీ దుస్థితి..

(రామమోహన్ రెడ్డి)

పత్రికా వ్యవస్థ. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన పాత్ర పోషించదగ్గది.కానీ నేడు పతనావస్థకు చేరువ అయ్యింది... అవుతూ ఉంది కారణం విలువలు విశ్వసనీయత లోపించడం. ఒక విదంగా చెప్పాలంటే .."సృష్టి కర్త ఒక బ్రహ్మ ఆ బ్రహ్మను సృష్టించింది ఒక అమ్మ"అలాంటి పవిత్రమైన అమ్మలాంటి

మిగతా 2లో






## తప్పుడు సాక్ష్యాలతో అక్రమ కేసులు..

### వైయస్ జగన్ ధ్వజం

తాడేపల్లి: ప్రతిపక్షంగా కష్టకాలంలో ఉన్న పార్టీకి, ఇప్పుడు లాయర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పార్టీ కార్యకర్తలపై తప్పుడు సాక్ష్యాలతో అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న ఈ సమయంలో పార్టీకి పెద్దన్నల్లా లాయర్లు పని చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. కలియుగం అంటే ఏమిటన్నది ఈ 14 నెలల చంద్రబాబు పాలన చూస్తే అర్ధమవుతుందన్న వైయస్ జగన్, ఈ కాలంలో ఎక్కడా న్యాయం, ధర్మం లేదని తేల్చి చెప్పారు.వైయస్ఆర్‌సీపీ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల లీగల్‌సెల్ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడిన వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..: ఈ రోజు రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు. ఈ సందర్భంగా మీరు పోషిస్తున్న పాత్ర ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.

మిగతా 2లో



## ఉత్తర కాశీలో జలప్రళయం... కొట్టుకుపోయిన గ్రామం

ఉత్తరాఖండ్:దేవభూమి ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఉత్తరకాశీ జిల్లాలో మంగళవారం సంభవించిన కుండపోత వర్షం (క్లౌడ్ బరస్ట్) పెను విషాదాన్ని మిగిల్చింది. హర్సిల్ సమీపం లోని ధారాలీ ప్రాంతంలో ఆకస్మిక వరద పోటెత్తడంతో ఒక గ్రామం పూర్తిగా కొట్టుకు పోయినట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం అందడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ధారాలీ వద్ద ఉన్న ఖీర్ గఢ్ వాగులో నీటిమట్టం ఒక్కసారిగా ప్రమాదకర స్థాయిలో పెరగడంతో వరద నీరు సమీపంలోని మార్కెట్ ప్రాంతాన్ని ముంచెత్తింది. దీనివల్ల తీవ్ర ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీస్,

మిగతా 2లో

## చేనేతకు చేయూత...

హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని భరించాలని నిర్ణయం
మగ్గాలకు 200, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
రూ. 5 కోట్లతో నేతన్నలకు త్రిఫ్ట్ ఫండ్
చేనేత శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు
జాతీయ చేనేత దినోత్సవం నుంచి నిర్ణయాల అమలు



2



## ఏపీ బలంగా పుంజుకుంటోంది... : మంత్రి నారా లోకేశ్



# శభాష్ కలెక్టర్ గారు...

2

అన్నదాతల మనస్సు దోచుకున్న డా.లక్ష్మీశ
ఐఎఎస్ అంటే అందరికీ అండ అంటున్న కలెక్టర్ ..
విచ్చలవిడి ఎరువులు వాడి నేలను నిస్సారం చేసుకోవద్దని సూచన
ఉద్యాన పంటలతోనే రైతు ఇంట సిరుల పంట
అగ్రీ టెక్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు
స్వయంగా వరి నాట్లు వేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
రైతన్న వెంట మేమంతా ఉన్నామనే భరోసా కల్పించిన కలెక్టర్



ప్రజాభూమి


### ఉత్తర కాశీలో జలప్రళయం... కొట్టుకుపోయిన గ్రామం

మొదటిపేజీ తరువాయి

అగ్నిమాపక శాఖ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్), భారత సైన్యం రంగంలోకి దిగాయి. విపత్తు సహాయక బృందాలు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ధారాలీ ప్రాంతంలో కుండపోత వర్షం వల్ల జరిగిన నష్టం గురించి తెలిసి చాలా బాధపడ్డాను. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి" అని ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు. సీనియర్ అధికారులతో తాను నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని చెప్పారు. "అందరూ క్షేమంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.అధికారులు నదీ తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. నదులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, పిల్లలు, పశువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# సంపాదకీయం

## గల్లాకు పెద్ద సీటు గ్యారంటీనా ?



తెలుగుదేశం పార్టీలో రెండు సార్లు ఎంపీగా గెలిచారు. బలమైన సామాజిక నేపధ్యం ఉంది. రాజకీయంగా కూడా అంగబలం అర్థబలంతో ఉన్న వారు, వైసీపీ ప్రభంజనంలో సైతం 2019 గెలిచిన వచ్చిన ముగ్గురు ఎంపీలలో ఆయన ఒకరు. ఆయనే గల్లా జయదేవ్. గుంటూరు పార్లమెంట్ సీటు నుంచి 2014, 2019లలో గెలిచిన గల్లా జయదేవ్ 2024లో కూడా సీటు గ్యారంటీ. గెలుపు సైతం గ్యారంటీ. కానీ ఆయన తీసుకున్న ఒక షాకింగ్ డెసిషన్ వల్ల ఈ రోజు రాజకీయ త్రాసులో కిందన ఉండాల్సి వస్తోంది అంటున్నారు. ఇదిలా ఉంటే గల్లా జయదేవ్ కి కేంద్ర మంత్రి చాన్స్ జస్ట్ మిస్ అని అంటున్నారు. ఆయన కనుక 2024లో పోటీ చేసి ఉంటే పెమ్మసాని చంద్రశేఖర్ స్థానంలో ఆయనే కేంద్ర మంత్రిగా అయి ఉండేవారు అని అంటున్నారు. కానీ రాజకీయంగా లక్ ని ఆయన అలా జార్చుకున్నారు అన చర్చ అయితే ఉంది. ఇవన్నీ పక్కన పెడితే గల్లా జయదేవ్ పొలిటికల్ గా రీ ఎంట్రీ కోసం చూస్తున్నారు అన వార్తా కథనా లు వినిపిస్తున్నాయి. ఆయన 2024 ఎన్నికల్లో పోటీ చేయను అని ఎన్నికల ముందు ఒక నిర్ణయం తీసుకున్నారు రాజకీయాలకు దూరం అని ప్రకటించారు. దాంతో చాలా మంది ఆశ్చర్య పోయారు. మంచి పొలిటికల్ కెరీర్ ని ఆయన వదిలేసుకుంటున్నారు అని కూడా అనుకున్నారు. మరో వైపు చూస్తే పరిశ్రమలు వ్యాపారాల గురించి ఆలోచించి ఆయన ఈ విధంగా డెసిషన్ కి వచ్చారు అని అంటున్నారు. దాంతో పాటు గత వైసీపీ ప్రభుత్వం తో వెక్స్ అయిపోయి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు అని అంటున్నారు. అయితే తాజాగా మీడియా కంటబడ్డారు. ఈ సందర్భంగా తన మనసులో మాటను బయటపెట్టారు. తప్పకుండా రాజకీయాల్లో రీ ఎంట్రీ ఉంటుందని కూడా స్పష్టం చేశారు. పార్టీ పెద్దలతో చర్చిస్తున్నాను అన్నారు. అంటే టీడీపీ పెద్దలు ఆయన రాకకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు అని ప్రచారం సాగుతోంది. బలమైన రాజకీయ నేపథ్యం కలిగిన గల్లా కుటుంబం కనుక ఆయన మరోసారి తన రాజకీయ ఆసక్తిని ప్రదర్శిస్తే టీడీపీ పెద్దలు సుముఖంగానే ఉంటారు అని అంటున్నారు.ఇక రాజ్యసభ సీటు మీద గల్లా జయదేవ్ ఫోకస్ పెట్టారు అని అంటున్నారు. 2026లో ఏపీ నుంచి నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతున్నాయి. అందులో నుంచి ఒక దానిని ఆయన ఆశిస్తున్నారు. రెండు సార్లు ఎంపీగా లోక్ సభకు పనిచేసిన అనుభవం తో పాటు వివాదరహితునిగా ఉండడం ఆయనకు కలసి వచ్చే విషయంగా చెబుతున్నారు. అదే విధంగా సూపర్ స్టార్ క్రిష్ణ కుటుంబానికి చెందిన వారు కాబట్టి కూడా ఆయనకు టీడీపీలో ప్రత్యేక స్థానం ఉంటుందని చెబుతున్నారు. దాంతో గల్లా జయదేవ్ మరోసారి పార్లమెంట్ లో పెద్దల సభలో కనిపించే చాన్స్ తప్పకుండా ఉంటుందని అంటున్నారు.

# పార్థ పాత్రికేయులకు పునర్జన్మ నివ్వరా..!?

మొదటిపేజీ తరువాయి

అడబిడ్డను ఆగంతకుల అఘాయిత్యానికి గురై బిడ్డ పడే ప్రసవ వేదన పురిటి నొప్పులు ఎలా భరించి బ్రతుకుందో లేక బ్రతికన అది కూడా ఒక బ్రతుకేనా అని ఈ సమాజం ఎలా చూస్తుందో అంత కంటే దయనీయ మైన స్థితిలో నేడు పవిత్ర మైన పత్రికా వ్యవస్థ అటు ప్రసవ వేదన పడలేక ఇటు పురిటి నొప్పులు భరించలేక ప్రాణాలు పోతాయేమోనన్న భయం..ప్రాణం నిలబడాలంటే చికిత్స అందించే వారు ఉన్నారో లేరో అన్న అనుమానాలు, ఆందోళనల మధ్య కొట్టుమిట్టాడుతున్న దుస్థితి నేడు ఏర్పడిందని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కారణం "పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పిన పత్రికా సైన్యాధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావు. పత్రికను పైకి తేవడానికి నార్ల అనేక కొత్త ఒరవడులు ప్రవేశపెట్టారు.అదేవిధంగా ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించిన యోధుడు నార్ల. ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టేవారు నిజాయితీగా, నిర్భీతిగా ఉండాలని కోరేవాడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని చెప్పాడు ఇప్పుడు సరిగ్గా అదే విధమైన విధానాన్ని అవలంభిస్తున్నారు కొందరు మహానుభావులు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా పేర్కొనబడుతున్న పత్రికా వ్యవస్థ మిగిలిన మూడు వ్యవస్థలైన శాసనసభ, కార్యనిర్వాహక శాఖ, న్యాయవ్యవస్థలో ఒక న్యాయ వ్యవస్థను కొంచెం మినహాయింపు ఇస్తే మిగిలిన రెండు వ్యవస్థలను పూర్తిగా నియంత్రణ చేయుట లో నాడు సఫలీకృతం అయ్యాయని చెప్పడంలో సందేహం అక్కర్లేదు. కానీ నేడు కొంతమంది స్వార్థ పరులు తమ ఉనికి కోసం,వ్యక్తి గత అవసరాలు స్వలాభం కోసం నాలుగో స్తంభాన్ని పూర్తిగా రాజకీయ నాయకులు పాదాల దగ్గర మొకరిల్లేలా చేశారు. అందుకు కారణాలను పరిశీలిస్తే సంఘాలు వాటి ముసుగులో కుల సంఘాలు ఏర్పాటు చేసుకుని తమ ఆధిపత్యం కోసం అక్షర జ్ఞానం, పత్రికా విలువలు లేని వారిని అందలం ఎక్కించడం మూలాన రైతు మెత్తనైతే గుబ్బం మూడు కాళ్ల మీద నడుస్తోందన్న రీతిన పత్రికా వ్యవస్థలను నీచ స్థితికి దిగజార్చి వేయడం జరిగింది. ఇలా జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పాత్రికేయుల కు ఇచ్చే గుర్తింపు కార్డును కూడా అదొక సంజీవనిలా తయారు చేశారు ఈ సోకాల్డ్ మేధావి వర్గాలు.ఒక అక్రిడేషన్ ఇవ్వాలంటే ఏదైనా అన్ని అనుమతులు ఉన్న పత్రికా యజమాన్యం సిఫార్సు లేఖ ఇవ్వాలి. అప్పుడు ఆ సిఫార్సు లేఖ ఇచ్చిన పత్రికా యొక్క అన్నింటిని పరిశీలన చేసి అక్రిడేషన్ మంజూరు చేస్తారు.అయితే ఇక్కడ తల్లీ ముందా పిల్ల ముందా అంటే తల్లే ముందురా బాబు అని అనాది గా మొత్తుకు చస్తున్న అధికార యంత్రాంగాన్ని కూడా అడ్డదిడ్డంగా తయారుచేసి పిల్లే ముందు తల్లితో పని లేదన్న ధోరణికి తీసుకవచ్చిన నేటి జర్నలిస్టు సంఘాలకు సలాం కొట్టాలనిపిస్తుంది. ఎందుకంటే ఇంకొకటి కొడితే అది అప్రజాస్వామికంసువుతుంది కాబట్టి. కేవలము కొంతమంది స్వార్థ పరుల మూలానా ఈ పరిస్థితి దాపురించితే ఆనాటి ముఖ్యమంత్రి అత్యంత దయనీయంగా అక్రిడేషన్ ల విషయంలో కానీ పత్రికా వ్యవస్థ పై ఉండటం జరిగింది. సరే కర్ణుడి చావుకు అనేక కారణాలు అన్నట్లు ఆ ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు.14 నెలలు గడిచిన తరువాత చావు తప్పి కన్ను లొట్ట పోయిందన్న చందాన ఎట్టకేలకు నేడు అక్రిడేషన్ కు సంబంధించి క్యాబినెట్ లో జీవో వస్తుందని కోటి ఆశలతో అక్రిడేషన్ కార్డు దారులు కళ్ళలో ఒత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు అయితే ఇక్కడే అసలైన సమస్య ఒకటి బయోత్పాతం కలిగిస్తుందని కొంతమంది పత్రికాధిపతులు ఆందోళన చెందుతున్నారు. ఏలననగా అమ్మ పెట్టదు అడుక్కోనివ్వదన్న చందాన ప్రభుత్వ పెద్దలకు కూడా తలనొప్పి తెచ్చేలా ఎంప్యానెల్ మెంట్ అంటూ ఒకరు...అక్రిడేషన్ కమిటీ లో స్థానం కొరకు ఇంకొందరు ఎవరి తీరున వారు ఏదో ఒక విదంగా అక్రిడేషన్ జీవో వచ్చాక అది సోకాల్డ్ వ్యక్తులకు అనుగుణంగా లేకపోతే అడ్డంకులు సృష్టించేందుకు ఏమాత్రం కూడా వెనుకాడబోమని రీతిలో వారి వారి మార్గాలను అన్వేషిస్తున్నారు కొందరు. అయితే పత్రికా వ్యవస్థ పథనానికి మూల కారణం పత్రికా వ్యవస్థ విలువలు నిలబడేలా చేయగల ప్రతిభావంతుడు,పత్రికా రంగంపై పూర్తి అవగాహన కలిగిన పౌరసరఫరాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అక్రిడేషన్ కార్డుల జారీ విషయం లో సరళీకృత మైన విధానం అవలంభిస్తారని,అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తున్న అమరావతి రూపశిల్పి ఐదుకోట్ల ప్రజల ఆశాజ్యోతి అందరి వాడు నారా చంద్రబాబు నాయుడు,భావి ముఖ్యమంత్రి,యువకిరణం లోకేష్ న్న లోకొత్తర ధర్మాన్ని విస్మరించ కుండా ఇప్పటికే ఖాకీల దగ్గర కీచులాట,కలెక్టర ల వద్ద గావుకేకలు వేసే సంఘాల ముసుగులో సన్నాసి పనులు చేస్తున్న వారి సోధిని పట్టించుకోకుండా విజ్ఞతతో ఆలోచన చేసి అందరిమనస్సు ల్లో ఉన్న అవిజ్ఞాలను తొలగించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేసి అభాశుపాలవుతున్న నాలుగో స్తంభానికి ఆయువు నింపి పునర్జన్మ ప్రసాదించి పుణ్యం కట్టుకుని పది కాలాల పాటు ప్రభుత్వం నుంచి మంచి కార్యక్రమాలు చేయాలని పలువురు పత్రికా సంపాదకులు తమ ఆఅభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# శభాష్ కలెక్టర్ గారు...

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

అన్నదాతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. రైతుల క్షేమం, సంక్షేమంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారమవుతుందని, ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో జరిగింది. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. రైతు జి.రవీంద్రనాథ్ ఠాగూర్ పొలంలో వరి నాట్లు వేసి.. రైతులు అన్నివిధాలా ఎదిగేందుకు మేమంతా వారి వెనుక ఉన్నామనే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ ప్రత్యేక సమస్యలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగునీరు, విత్తనాలు, ఎరువులు, సీసీఆర్సీ కార్డులు, పంట రుణాలు.. ఇలా ప్రతి అంశానికి సంబంధించి రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎక్కడా ఎరువుల కొరత లేదని.. బయోమెట్రిక్ ఆధారిత ఆన్లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే విచ్చలవిడిగా ఎరువులు వినియోగించవద్దని, తెలిసో తెలియకో అలా వినియోగిస్తే నేల నిస్సారమై, సాగుకు పనికిరాకుండా పోతుందన్నారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే ఎరువులు, పురుగు ముందులు వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్టతో భూసారం పెరుగుతుందని..అదేవిధంగా ప్రకృతి సేద్య విధానాలను కూడా అనుసరించాలని సూచించారు.

గుంటుపల్లిలో ప్రధానంగా బీపీటీ 5204, ఎంటీయూ 1318, ఎంటీయూ 1262, పీఎల్ 1100 రకాలు పండిస్తున్నారని.. వరికి సంబంధించి మొదటి దఫా యూరియా గుళికలు వేసి తర్వాత రెండు, మూడు విడతల్లో నానో యూరియాకు ప్రాధాన్యమివ్వాలని.. దీనివల్ల దాదాపు 50 శాతం ఎరువు ఆదా అవడమే కాకుండా సామర్థ్యమూ పెరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటికే 39 వ్యవసాయ డ్రోన్లు అందించామని, ఇక్కడ కూడా అవసరం మేరకు డ్రోన్లను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం లక్ష్యంగా హైటెక్ అగ్రికల్చర్, ప్రెసిషన్ అగ్రికల్చర్, మార్కెట్ లింక్డ్ అగ్రికల్చర్కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. సాగు పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ (91549 70454) అందుబాటులో ఉందని.. కాల్ చేసి సమాచారమిస్తే వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి వదంతులు నమ్మొద్దన్నారు. ఎరువులను అధిక ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా సంబంధీకులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు.ఉద్యాన పంటలతో సిరుల పంట:కేవలం వరికి మాత్రమే పరిమితం కాకుండా ఉద్యాన పంటల సాగు దిశగా కూడా ముందుకు సాగాలని.. ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా పండ్ల, పూల తోటల సాగు చేపట్టి రెండు నుంచి మూడు రెట్ల అధికా ఆదాయం పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

ఈ ఏడాది జిల్లాలో 4 వేల ఎకరాల ఉద్యాన పంటల సాగును లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికే 3,800 ఎకరాల్లో చేపట్టడం జరిగిందన్నారు. పొలం గట్లపైనా మునగ వంటి పంటలు పండించవచ్చన్నారు. తాజా సమావేశంలో రైతులు తమ దృష్టికి తెచ్చిన వీటీపీఎస్ కాలుష్యం, గ్రీన్ బెల్ట్ వంటి వాటిపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్ భూక్యా కవిత, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఏడీ శ్రీనివాసరావు, టెక్ ఏవో వాసుదేవ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి యడవల్లి రజని, పీఏసీఎస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, స్థానిక ప్రగతిశీల రైతులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతకు చేయూత...

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

చేనేత రంగానికి ఊతమిచ్చేలా... నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్షించారు. చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగంగా ఉందని.. దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఈ మేరకు ఇటీవల జమ్మలమడు గు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు. మగ్గాలకు 200 యూనిట్లు.. అలాగే పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించేందుకు సిద్దమైంది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల చేనేత రంగం పుంజుకుంటుందని... తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. దీని వల్ల చేనేత వస్త్రాలకు విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో థ్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచిం చారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో చేనేత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీకి చెందిన చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు వచ్చాయి...వన్ డిస్ట్రిక్..వన్ ప్రొడక్ట్ విభాగం లోనూ మొదటిసారి అవార్డు దక్కించుకుంది. ఈ అవార్డులను సమీక్షకు ముందు సీఎం చంద్రబాబుకు అధికారులు చూపించారు

## ఏపీ బలంగా పుంజుకుంటోంది...

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దీనికి నిదర్శనంగా జూలై నెలలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డు సృష్టించాయని రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలను వెల్లడించారు.రాష్ట్రంలో 2017లో జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ ఎన్నడూ లేనంతగా 2025 జూలై నెలలో రూ.3,803 కోట్లు వసూలైనట్లు లోకేశ్ పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆయన వివరించారు. ఈ వృద్ధి రేటు దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధికమని, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో మూడో స్థానంలో నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్ మళ్లీ పుంజుకుంది, ఇది ఆరంభం మాత్రమే" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కీలక అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా విజయవాడలో బుధవారం 'ఎంపవరింగ్ ఇండియాస్ గ్రీన్ ఫ్యూచర్' పేరుతో గ్రీన్ స్కిల్లింగ్ సదస్సును నిర్వహించనుంది. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ కార్యక్రమంగా దీన్ని అభివర్ణిస్తున్నారు.ఈ సదస్సు ద్వారా సౌర, పవన విద్యుత్ తయారీ, నిర్వహణ వంటి రంగాల్లో వేలాది మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నారు. స్వనీతి ఇనిషియేటివ్, ఆంధ్రప్రదే శ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) సంయుక్తంగా ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నా యి. ఈ సదస్సులో మంత్రి లోకేష్, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్తో పాటు 250 మందికి పైగా పారిశ్రామికవేత్తలు, పాల్గొననున్నారు.

## తప్పుడు సాక్ష్యాలతో అక్రమ కేసులు..

మొదటిపేజీ తరువాయి... మీరు పార్టీకి అన్ని విధాలుగా ఒక పెద్దన్న పాత్ర పోషిస్తున్నారు. అడగకపోతే అమ్మ అయినా అన్నం పెట్టదు అన్నట్లుగా.. కోరకపోతే దేవుడు కూడా దేవుడు కూడా వరిమివ్వడు అన్నట్లుగా.. పిటిషన్లు వేసి, మీరు న్యాయస్థానంలో నిలబడకపోతే, న్యాయం కూడా దక్కదు. అందుకే మీరు పోషిస్తున్న పాత్ర అభినందనీయం. కలియుగం అంటే ఏమిటన్నది చంద్రబాబునాయుడుగారి 14 నెలల పరిపాలన చూస్తే తెలుస్తుంది. ఇదే కలియుగం అనేది కనిపిస్తుంది. ఎక్కడా న్యాయం లేదు. ధర్మం లేదు.ఇలాంటి పరిస్థితుల మధ్య న్యాయం జరగడం కోసం, బాధితుల తరపున గట్టిగా నిలబడి వారి స్వరం వినిపించాల్సిన పరిస్థితి ఏదైనా ఉంది అంటే, మన భుజాల మీద బాధ్యత మరింత పెరిగింది. ఎందుకంటే గతంలో ఎప్పుడూ చూడనివి ఇప్పుడు చూస్తున్నాం. ఏదైనా సరే, న్యాయం, ధర్మం జరగాలంటే, బాధితులకు వారి తరపున ఎవరైనా నిలబడతారంటే మీరే. అందుకే మీ పాత్ర చాలా ముఖ్యం. కాబట్టి మీరు పోషించే పాత్ర చాలా గొప్పది. మీ పాత్ర చాలా ముఖ్యం. మరీ ముఖ్యంగా కష్టకాలంలో, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్దన్నగా మీరు చేస్తున్న పాత్ర, పార్టీ ఎప్పటికీ మర్చిపోదు.

## కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



పట్టణంలోని ఎస్ జెపి పాఠశాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ జె.పద్మావతి హాజరై తల్లిపాల వారోత్సవాలు విశిష్టత గురించి వివరించారు. అమ్మ పాలు అమృత%శీ% కన్నా విలువైనవి, బిడ్డ మెదడు అభివృద్ధికి, రోగ నిరోధక శక్తి పెంచడానికి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. కేవలం బిడ్డకు 6 నెలలు వచ్చే వరకు తల్లి పాలు మాత్రమే పట్టించాలని, పరిశు భ్రత పాటించాలని, వ్యాధి నిరోధక టీకాలు నిర్ణీత సమయంలో వేయించాలని, తల్లి ఎక్కువ పౌష్టికాహారం తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి,తల్లులు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి మండల నందీశ్వర మండల సమైక్య ను ఆదర్శంగా తీసుకోండి. విజయనగరం పిడి శ్రీనివాస్ ఫణి.

ప్రజా భూమి, లేపాక్షి



జిల్లాలో లేపాక్షి మండల నందీశ్వర మండల సమాఖ్యను జిల్లాలోని మహిళా సంఘాలు ఆదర్శంగా తీసుకోవాలని విజయనగరం ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ఫణి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జిల్లా సమాఖ్య కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి లేపాక్షి మండల సమైక్యలో జరుగుతున్న జీవనోపాదులపై ఆరా తీశారు. పలు విషయాలపై చర్చించారు. లేపాక్షి మండల సంఘాల పనితీరును తెలుసుకున్నారు. మహిళా సంఘాలు చక్కగా నడుస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి హాజరైన 32 మండలాలకు చెందిన మండల సమాఖ్య అధ్యక్షులు లేపాక్షి మండల సమాఖ్యను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఎం ఫైనాన్స్ రామిరెడ్డి, డిపిఎం ఎంకే సత్యనారాయణ, డిపిఎం లైవ్లీహుడ్ రామ్మోహన్, డిపిఎం సిబిఓ ఫైనాన్స్ అరుణ, ఏపిఎం రామేశ్వర్ రెడ్డి, ఎస్ వి ఈ పి ఏపిఎం ఓబులేసు, ఉన్నతి ఏపిఎం లలిత తదితరులు పాల్గొన్నారు.

## యువత దురలవాట్లకు దూరంగా ఉండాలి

### -డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




విద్యార్థులు, యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హిందూపురం ప్రభుత్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కె.సి.కె నాయక్ పేర్కొన్నారు. స్థానిక ఎన్ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రగతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. వైద్య విజ్ఞానం పై విద్యార్థులకు కనీస పరిజ్ఞానం ఉండాలని, ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో ఉండే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరుపేదలు, నిరక్షరాస్యులైన ఎంతోమంది అమాయకులు, సామాన్యులు వైద్య సదుపాయాలపై అవగాహన లేక ఎంతో నష్టపోతున్నారన్నారు. ఇలాంటి వారికి సరైన అవగాహన కల్పించే బాధ్యతను, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశులు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, యన్ సి సి ఆఫీసర్ సరస్వతి, అధ్యాపకులు బోజప్ప, రవి నాయక్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రంగనాయకులు, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ అమరేష్, డయాగ్నటిక్ సెంటర్ ఇన్చార్జ్ హరీష్, ఫార్మసిస్ట్ హఫీజ్, జార్జియా దేశంలో ఎంబిబిఎస్ విద్యనభ్యసిస్తున్న నిహా కౌశిర్ పాల్గొని ప్రసంగించారు.

## చీర కొనివ్వలేదని ఇంటర్ విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య

### టూ టౌన్ పోలీసులు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




ధర్మవరం పట్టణంలోని బాలాజీ నగర్ కు చెందిన గట్టు భాగ్యమ్మ శ్రీరాములు కు సంతానమైన ఉషారాణి చీర కొనివ్వలేదని ఇంట్లోనే ఉరివేసుకొని మృతి చెందింది.ఈ సందర్భంగా పోలీసులు, తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గట్టు భాగ్యమ్మ భర్త శ్రీరాములు కూలి మగ్గము,టీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు.మృతి చెందిన ఉషారాణి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బైపిసి రెండవ సంవత్సరం చదువుతోంది.నా భర్త మద్యంకు అలవాటు పడడంతో దాదాపు 5 లక్షల వరకు బయట అప్పులు చేయడం జరిగిందని తెలిపారు.ఈ క్రమంలో ఈనెల 4వ తేదీ రాత్రి చిన్న కూతురు గట్టు ఉషారాణి తన కాలేజీలో ఫేర్వెల్ పార్టీ ఉందని కొత్త చీర కొనమని అడిగింది.కానీ పరిస్థితులు బాగా లేవని తల్లి చెప్పినా కూడా మొండిగా అన్నము తినక రాత్రి నిద్ర పోయిందని తెలిపారు.తదుపరి ఐదవ తేదీ తెల్లవారుజామున నిద్రలేచి చూడగా ఇంట్లోనే ఉరి వేసుకుని చనిపోయిందని తెలిపారు. సమాచారాన్ని తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయాలి

### - ఏపియూడబ్ల్యూజె మండల అధ్యక్షుడు వి.రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు వెంటనే జారీ చేయాలని, పెండింగ్ సమస్యలు పరిష్కారించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియూడబ్ల్యూజె) వేంపల్లె మండల శాఖ అధ్యక్షుడు వరికూటి రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆ యూనియన్ పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ లోకేష్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త అక్రిడిటేషన్లు జారీ చేయడంలో జాప్యం చేస్తుందని, దీంతో జర్నలిస్టులు పలు సదుపాయాలు పొందలేక పోతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రిడిటేషన్ల సంఖ్య తగ్గించిదని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు లేకపోవడమే కాకుండా హెల్త్ కార్డు పొందే అవకాశాన్ని కోల్పోయారని మండిపడ్డారు. ఆ నియమావళిని సవరించి, పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ఇప్పటికీ సవరణకు సంబంధించిన కొత్త జీఓ విడుదల కాలేదని, గత ప్రభుత్వం జారీ చేసిన అక్రిడిటేషన్లు ఇంకా కొనసాగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి గడువు పొడగించకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజె యూనియన్ సభ్యులు మహబూబ్ బాషా, మధుసూదన్ రెడ్డి, శివకేశవరెడ్డి, ఖదీర్, కేశవ ప్రతాప్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి.

ప్రజా భూమి ముద్దనూరు



ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏ,పీ,యు,డబ్ల్యూ,జె) రోజును పురస్కరించుకొని, రాష్ట్ర, జిల్లా కమిటీలఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డి,టి వరద కిషోర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా జర్నలిస్టు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు, అ క్రిడేషన్ ఇవ్వడంలో కాలయాపన చేయకుండా వెంటనే ఇవ్వాలని అన్నారు.

# గత ఎన్నికలలో ప్రజలు చిత్తుగా ఓడించిన ఇంకా బుద్ధి రాలేదు..

## మాజీ సీఎంపై ఫైర్ అయిన ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

గత ఎన్నికల్లో చిత్తుగా ఓడి , కనీసం ప్రతిపక్ష హోదా కూడా సంపాదించలేని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరు ఇప్పటికీ మారకపోవడం దారుణం.వారి అనుచరుల ప్రవర్తనలో గాని మాటల్లో గాని ఎలాంటి మార్పు రాకపోగా, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరం.వైఎస్ఆర్సిపి నుండి మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా వివిధ ఉన్నత పదవులు అలంకరించిన వ్యక్తులు సైతం నైతికతను విడిచిపెట్టి, సమాజం గమనిస్తుందనే భయం లేకుండా, అసభ్య పదజాలం వినియోగించడం.. మహిళా ఎమ్మెల్యేపై సైతం అసభ్యపద జాలం తో మాట్లాడడం చాలా దారుణం.అలాంటి వ్యక్తులను పెంచి పోషిస్తున్న మాజీ ముఖ్యమంత్రి లాంటి వ్యక్తులు రాజకీయాల్లో కొనసాగడం దురదృష్టకరం. నిత్యం విలువలు విశ్వసనీయత అంటూ కబుర్లు చెప్పే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి నైతిక విలువలపై అవగాహన లేదని అర్థమవుతుంది. గత ఎన్నికల్లో ఘోర పరాజయం చెందిన తర్వాత కూడా నిత్యం అబద్దాలు చెబుతూ, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాడు..
జగన్మోహన్ రెడ్డి చెప్పే నీతులకు , చేసే పనులకు సంబంధం ఉండటం లేదు...
తన అనుచరులతో తల్లి చెల్లిని కూడా అవమానపరిచే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి.అలాంటి వ్యక్తికి మహిళల పట్ల గాని, సమాజం పట్ల గాని గౌరవం ఉంటుంది, అని అనుకోవడం భ్రమే అవుతుంది.సొంత బాబాయి మరణం పై సాక్షి ఛానల్, పేపర్ ని అడ్డం పెట్టుకొని



తప్పుడు రాతలు రాయిస్తూ, తప్పుడు ప్రచారం చేశారు.గుండెపోటు, గొడ్డలి పోటంటూ, నారాసుర రక్త చరిత్ర అంటూ రకరకాల కథనాలతో సొంత బాబాయి మరణం పై నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేశారు.మరణించిన బాబాయ్ వ్యక్తిగత జీవితంపై కూడా సాక్షి వేదిక తప్పుడు ప్రచారాలు చేశారు.సొంత చెల్లెలు, అమ్మను సైతం ఇబ్బంది పెట్టిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి.గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ వేధించి హింసించి అతని మరణానికి కారణమైన వ్యక్తులను ఈ సమాజం ఎప్పటికీ మర్చిపోదు.తెలుగుదేశం పార్టీ కార్యకర్త తోట రామచంద్రయ్యను చంపిన విధానం కూడా ఎవరూ మర్చిపోరు.మీలాంటి వ్యక్తులకు రాజకీయాల్లో కొనసాగే హక్కు గాని అర్హత గానీ లేదు.నాసిరకంతో కూడిన కల్తీ మద్యం వ్యాపారం చేసి రాష్ట్రంలో ఎందరో ప్రాణాలను బలితీసుకున్నారు.వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారు.గంజాయి స్మగ్లర్లను పరామర్శించడం కోసం ఒక మాజీ ముఖ్యమంత్రి వెళ్లడం అత్యంత విడ్డూరం.జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి, విలువలతో కూడిన రాజకీయం చేయాలని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను

## అగ్ని బాధితులను పరామర్శించి రూ.30 వేలు ఆర్థిక సాయం అందించిన ఏపూరి శ్రీనివాసరావు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడి గ్రామం దళితవాడలో అగ్ని ప్రమాదానికి గురైన బాధిత కుటుంబాలను పరామర్శించిన బీసీ ఐక్య సంఘర్షణ సమితి కన్వీనర్ మరియు మాజీ సర్పంచ్ ఏపూరి శ్రీనివాసరావు.కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఆరు ఇల్లులు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం చూసి కన్నీటితో ఉన్న వారిని చూసి చలించిపోయిన ఏపూరి శ్రీనివాసరావు వెంటనే ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నా సొంత గ్రామం నా కుటుంబ సభ్యులతో సమానం నేనెప్పుడూ మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు .ఆరు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలి పోయారు. పూర్తిగా నిరాశరాలైన నిరుపేద



కుటుంబాలు రెక్కాడితే గాని డొక్కడిని పరిస్థితి అగ్ని ప్రమాదానికి గురైన వారిని తక్షణమే ప్రభుత్వ. ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఒక్కొక్క కుటుంబానికి 5000/రూపాయలు చొప్పున 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం నెలకి సరిపడా నిత్యవసర సరుకులు మరియు దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏపూరి సత్యా నారాయణ. గోళ్ళ సత్యనారాయణ మైరాల నాగేశ్వరావుగణేషుల చక్ర బాబు షేక్ సుబాన్ చెనుబోయిన నాగేశ్వరావు తంగెళ్ల ఆనందరావు కురెళ్ల భద్రరావు మరియు చిన్న శంకర్లపూడి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శంఖవరం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్

**తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవి శిశువులకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.**
**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా**



ప్రజా భూమి శంఖవరం

శంఖవరంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఐ.సి.డి.ఎస్, శంఖవరం వారు ఏర్పాటు చేసిన "మిషన్ వాత్సల్య పథకం" మరియు "బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన" కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మిషన్ వాత్సల్య పథకం లో భాగంగా అనాధ శిశువుల



కోసం ఏర్పాటు చేసిన ఉయ్యాలను ఆవిష్కరించారు. అనంతరం "తల్లిపాల వారోత్సవాలు-2025" లో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శిశువులకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవి అని వాటివల్ల శిశువులలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. బాలల చట్టాలపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల సిబ్బందికి అవగాహన సదస్సు

ప్రజాభూమి, ముదిగుబ్బ

మండలంలోని పలు శాఖలకు చెందిన సిబ్బందికి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలయ సమావేశ భవనంలో పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.శ్వేత, డా.రాజేంద్ర, మండల విద్యాధికారి రమణప్ప లు లింగ వివక్షత, బాల్య వివాహాల నిర్మూలన, అబార్షన్లు నివారించుట, ఫోక్సో చట్టం, జాతీయ నులి పురుగుల దినోత్సవం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండలంలోని సచివాలయాల కార్యదర్శులు, మహిళా పోలీసులు, హెల్త్ సెక్రటరీలు, పలు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, హెల్త్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ పిసిపిఎన్డిటి చట్టం 1994 ప్రకారం లింగ వివక్షత చూపరాదని, ఎంటిపి చట్టం 1971 మేరకు అబార్షన్లు చేయరాదని,




అదేవిధంగా బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం గూర్చి వివరిస్తూ ఫ్యామిలీ ప్లానింగ్ పద్ధతుల గూర్చి తెలియపరిచారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 12న అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 1-19 సంవత్సరాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన గోలీలు అందుబాలన్నారు. పాఠశాలలకు వెళ్ళని పిల్లలను గుర్తించి ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు.

## సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాభూమి, పుట్లూరు.

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగిపు వద్దు పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరిగినదిఈ సందర్భంగా పుట్లూరు మండల సిపిఐ, సిపిఎం పార్టీల మండల కార్యదర్శిలు , పెద్దయ్య,, సూరి మాట్లాడుతూ!
రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చారుకానీ సంవత్సరంలోనే 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీలను అదనంగా మోపారు. మరో 842 కోట్ల భారాన్ని మోపడానికి ఈ ఆర్ సి అనుమతి కోరింది. మీటర్లకు అయ్యే ఖర్చు పదివేల నుండి17 వేల వరకు 93 నెలల పాటు (ప్రతి నెల బిల్లులో కలిపి ) ప్రజలపై మోపడం మరింత దారుణం. అధిక విద్యుత్ వినియోగించే సమయాలలో అధిక రేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయం. ప్రీ పెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుంది. కరెంట్ బిల్లు ఆన్లైన్లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారీతనం ఉండదని మనవి చేస్తున్నాం. అందుకే ఆదరణ స్పాట్



మెటల్ విద్యుత్ వినియోగదారులకి నష్టం, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతున్నాం. ఇండ్లకు స్మార్ట్ మీటర్లు బిగించడానికి వెంటనేఆపాలి, పాత మీటర్లను కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతిని అమలు చేయాలి, గృహాలకు స్పాట్ మీటర్లు పెట్టవద్దని, షాపులకు సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, చార్జీలు పూర్తి రద్దు చేసి బిల్లులు తగ్గించాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి, రాజు, బాలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టీ పెద్దయ్య, పెద్దన్న, భూషణం, సురేంద్ర, నడిపి నారాయణ, కే చిన్నారెడ్డి,%ఀ% పెద్దయ్య, వి కులయప్ప, బాల ఓబులేసు, దేవరాజు, బి, భాస్కర్ రెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ ఆఫీసు వద్ద ధర్నా

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు బిగించరాదు, విద్యుత్ ఛార్జీలు పంచరాదని కోరుతూ వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ ఆఫీసు వద్ద ధర్నా కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జంగాలపల్లి పెద్దన్న,సిపిఎం పార్టీ నాయకులు భాష,మారుతి, సిపిఐ నాయకులు పి.రవికుమార్,వై రమణ,సిఐటియు నాయకులు జెవి రమణ,టి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు ఎన్నికల ప్రచార సందర్భంగా రైతులకు ప్రజలకు వ్యాపారస్తులకు నష్టం కలిగించే స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అని, బాదుడే బాదుడు కార్యక్రమం సందర్భంగా పిలుపునివ్వడం జరిగిందని,ఆ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ నమ్మి అధికారాన్ని కట్టబెట్టడం జరిగిందని తెలిపారు.అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పూర్తి స్థాయిలో స్మార్ట్ మీటర్లు బిగించడం జరుగుచున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఎల్.ఆదినారాయణ,జి హరి,ఏ ఖాదర్ బాషా,వి వెంకటస్వామి, సుబ్రహ్మణ్యం, జబీఉల్లా,అబ్బాస్, ఏఐవైఎఫ్ నాయకులు రాజా, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గంగానమ్మ అమ్మవారి కిరీటము ఆభరణాలు సోరీ

## రంగాల్లోకి దిగిన క్లూస్ టీమ్స్ డాగ్ స్క్వేర్స్





ప్రజా భూమి, కామవరపుకోట

ఏలూరు జంగారెడ్డిగూడెం జాతీయ దారి పక్కన వేంచేసిన గంగానమ్మ అమ్మవారి ఆలయంలో చోరీ జరిగినట్లు తడికలపూడి ఎస్ఐ చెన్నారావు చెప్పారు. ఆయన కథనం ప్రకారం ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఊరు చివర ఉన్న శ్రీ గంగానమ్మ శ్రీ అంకాలమ్మ శ్రీ మహాలక్ష్మి అమ్మ వార్ల దేవాలయంలో రాత్రి అర్ధరాత్రి సమయంలో దొంగల పడడం జరిగింది. దొంగలు ముందుగా దేవాలయం వెనకవైపు నుంచి వచ్చి ఆలయ ప్రాంగణంలో ఉన్న విద్యుత్తు దీపాలు, సీసీ కెమెరాలు కొన్ని ధ్వంసం చేసి ఆ తర్వాత ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయం ముందు భాగంలో ఉన్న వారి వద్ద ఉన్న వస్తువులతో అమ్మవారి హుండీను పగలగొట్టే ప్రయత్నం చేశారు. అది పగలకపోవడంతో ఆలయం ముందు గేటుకు వేసి ఉన్న తాళాలు పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి తలకి ఉన్న వెండి కిరీటము అమ్మవారి మెడలో సూత్రాలు వెండి చెవులు మెడలో ఉన్న వివిధ రకాల ఆభరణాలు అపహరించి ఆలయ కమిటీ వారు చెప్పారు అని అవి దర్యాప్తులో తేలతాయని అన్నారు. గుడి గోడ దూకి వెళ్లిపోవడం జరిగింది. ఉదయాన్నే ఆలయానికి వెళ్ళిన పూజారి గుడి గేట్లు తీసి ఆలయంలోకి వెళ్లి చూడగా ఈ సంఘటన వెలుగులోకి వచ్చిందినీ వెంటనే విషయం తెలుసుకున్న పూజారి స్థానికంగా ఉన్న తడికలపూడి పోలీస్ స్టేషన్లో పోలీస్ తెలియజేయగా కేసు నమోదు చేసినట్లు చెప్పారు. హుటాహుటిన విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు జంగారెడ్డిగూడెం సీఐ వెంకట సుభాష్, తడికలపూడి ఎస్ ఐ చెన్నారావు వారి సిబ్బంది క్లూజ్ టీమ్స్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది రంగంలోకి దిగి ఆలయ ప్రాంగణంలో చుట్టుపక్కల దొంగలు యొక్క ఆనవాళ్లను సేకరించారని చెప్పారు. ఈ దొంగతనం ఆనుపాను చూసి, రెక్కీ నిర్వహించిన అనంతరం జరిగినట్లు తెలుస్తుందని అన్నారు. గుడి వద్ద భద్రత సిబ్బందిని కూడా ఏర్పాటు చేసుకోవాలని చూసిన చేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం

ప్రజా భూమి, కామవరపుకోట



ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ పిలుపు మేరకు మంగళవారం జర్నలిస్ట్స్ డిమాండ్స్ డే సందర్భంగా కామవరపుకోట ప్రెస్ క్లబ్ తరపున జర్నలిస్టుల డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ ఎలీషాకు అందజేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు తక్షణమే అక్రిడేషన్లు జారీ చేయాలని, అలాగే వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డ్ పథకంలో ఉన్న లోపాలను కూడా సవరించాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు తక్షణమే జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని.. విశ్రాంత జర్నలిస్టులకు వివిధ రాష్ట్రాల్లో అమలవుతోన్న విధంగా పెన్షన్ సదుపాయం కూడా ఇక్కడ కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకంను తక్షణమే పునరుద్ధరించడంతో పాటు జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వీరమల్లు మధుసూధన్‌రావు, కోశాధికారి వుయ్యూరు శుభాష్, సహాయ కార్యదర్శి ఇమ్మడి వీరభద్ర స్వామి పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై తాసిల్దార్ కు వినతిపత్రం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ పిలుపు మేరకు మంగళవారం జర్నలిస్ట్స్ డిమాండ్స్ డే సందర్భంగా జీలుగుమిల్లి ప్రెస్ క్లబ్బులు తరపున జర్నలిస్టుల డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ ఉదయ్ కుమార్ కు అందజేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు తక్షణమే అక్రిడేషన్లు జారీ చేయాలని, అలాగే వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డ్ పథకంలో ఉన్న లోపాలను కూడా సవరించాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు తక్షణమే జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని.. విశ్రాంత జర్నలిస్టులకు వివిధ రాష్ట్రాల్లో అమలవుతోన్న విధంగా పెన్షన్ సదుపాయం కూడా ఇక్కడ కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకంను తక్షణమే పునరుద్ధరించడంతో పాటు జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఏజెన్సీలో చట్టాలు అవరోధమైతే మైదాన ప్రాంతంలోనైనా ఎడ పట్టాలి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లను వెలిగెత్తి సాటారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి జర్నలిస్టు లకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన ఎమ్మార్వో మాట్లాడుతూ ఈ విషయాన్ని జిల్లా అధికారులకు ప్రభుత్వ దృష్టికి తక్షణమే తక్షణమే పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తుందని ఆయన ఆశాభా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు,మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు సభ్యులు, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలి ఏవో డి ముత్యాలరావు



ప్రజా భూమి, కామవరపుకోట

రైతులు వ్యవసాయంలో రసాయనిక ఎరువులు వాడుకొని తగ్గించాలని ఏవో డి ముత్యాలరావు అన్నారు. తడికలపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయంలో రోజు రోజుకి ఖర్చు ఎక్కువగా పెరుగుతుందని రైతులు ఖర్చును తగ్గించుకునే విధానం అలవర్చుకోవాలని తెలిపారు. దానికి ప్రత్యమ్నయంగా ప్రకృతి సేద్యాన్ని, ఈ సేంద్రియ వ్యవసాయ సాగు విధానానికి రైతులు మారాలని తెలిపారు. ప్రస్తుతం రైతులు రసాయనిక ఎరువులు, పురుగు మందులు వినియోగం ఎక్కువగా చేస్తున్నారని తద్వారా వ్యవసాయంలో ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. సహజ సిద్ధంగా ఎరువులు తయారు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు వద్దని అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాభూమి ,వేలేరుపాడు



స్మార్ట్ మీటర్లు బిగించే ఉద్దేశాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని మంగళవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రజలపై స్మార్ట్ మీటర్లు వద్దేవద్దని ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించి ఆ కార్యక్రమాన్ని విరమించుకోవాలని లేకుంటే దశల వారి ఉద్యమాలు కొనసాగించగలమని హెచ్చరించారు. అయినప్పటికీ మీటర్లు బిగించాలని చూస్తే అడ్డగించేందుకు సైతం సిద్ధంగ ఉన్నామని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అనుబంధ సంఘాలు ప్రజాప్రతినిధులు ఉన్నారు. ప్రధానంగా ఎండి మునీర్, బాడిస రాము, పిట్టా ప్రసాద్ ,సిరికొండ రామారావు, మడివి దుర్గారావు, ముత్యాలరావు, ధర్మముల రమేష్ ,కొల్లూరు సత్తిపండు, సమ్మయ్య ,ఇబ్రహీం ,పిట్టా ప్రసాద్, రాంబాబు ,సన్నిపెల్లి సాయిబాబు లు ఉన్నారు.

# కోకో సాగు ప్రోత్సాహానికి కేంద్రం చర్యలు

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వక సమాధానం.

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ మంగళవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.కోకో సాగును ప్రోత్సహించేందుకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అనుబంధ సంస్థ అయిన సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వివిధ రాష్ట్రాల్లో అధ్యయనాలు చేపట్టిందని, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్, అస్సాం, మహారాష్ట్ర, కర్ణాటకలోని తొమ్మిది కేంద్రాలలో కోకో జన్యురూపాల పరిశీలన, నేల వాతావరణ అనుకూలత, క్లోన్ల మరియు హైబ్రిడ్ల పరీక్షలు నిర్వహిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లో కోకో ఉత్పత్తి చేస్తున్న ప్రధాన జిల్లాలలో ఏలూరు ఒకటి అని కేంద్ర మంత్రి వెల్లడించారు.దేశవ్యాప్తంగా కోకో సాగును ప్రోత్సహించేందుకు కేంద్రం "మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం కింద నర్సరీలు, విస్తీర్ణ విస్తరణ, సాంకేతిక బదిలీ మొదలైన వాటికి మద్దతు అందిస్తున్నారని, డైరెక్టరేట్ ఆఫ్ కాషునట్ మరియు కోకో డెవలప్‌మెంట్ ఈ కార్యక్రమానికి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోందని, గత ఐదేళ్లలో 1218 హెక్టార్లలో కోకో సాగును ప్రోత్సహించగా, అదనంగా 11 నర్సరీల ద్వారా 33.55 లక్షల హైబ్రిడ్ మొలకల సామర్థ్యం కలిగిన నాట్లు ఉత్పత్తి చేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.ఐ.సి.ఏ.ఆర్, సిపిసిఆర్ఐ అధిక దిగుబడి కలిగిన 8 రకాలను విడుదల చేయడంతో పాటు శాస్త్రీయ సాగు విధానాలను అభివృద్ధి చేసిందని, కోకో వాణిజ్య పంట కావడంతో మార్కెట్ ధరలు అంతర్జాతీయ, దేశీయ పరిస్థితుల ఆధారంగా మారతాయని కేంద్ర మంత్రి మంత్రి తెలిపారు.2024-25లో మద్దతు ధరకు అమ్ముడుపోని కోకో గింజల సేకరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కిలోకు రూ.50 చొప్పున రూ.14.88 కోట్లు మంజూరు చేసిందని, 3776 మంది రైతుల నుండి 2358.92 మెట్రిక్ టన్నుల కోకో గింజలను సేకరించారని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# జనరంజక పాలనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది : ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా జనరంజక పాలనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కార యజ్ఞం నిరాటంకంగా కొనసాగుతోంది. గడిచిన ఏడాదికాలంలో అనేక ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారమార్గాలు చూపుతూ వచ్చారు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి.. ఇదేక్రమంలో మంగళవారం సైతం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే చంటి,,, నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జనరంజక పాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. సుస్థిరాభివృద్ధే ప్రధాన ఎజెండాగా తమ ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను ఆచరణాత్మకంగా చేసి చూపిస్తోంటే,,, వైసిపి నాయకులు విమర్శలతో, ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టాలనే కుటిల ప్రయత్నాలు చేస్తున్నారంటూ ఆయన ధ్వజమెత్తారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు ఆర్ & ఆర్ , జాతీయ రహదారులు భూసేకరణ పనులు వేగవంతం చెయ్యాలి

## యంయస్ యంఇ యూనిట్ల ఏర్పాట్ల లక్ష్యాలను సాధించాలి. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



జిల్లా కలెక్టరేట్లోని జిల్లా కలెక్టరు ఛాంబరు నుండి మంగళవారం పోలవరం ఆర్ & ఆర్ , యంయస్ యంఇ, జాతీయ రహదారులు భూ సేకరణ, 4 జి మొబైల్ టవర్ ఎయిర్టెల్, జియో, బియస్ యన్ యల్ టవర్సు పర్మిషన్లు, తదితర అంశాలుపై అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి భూములు అందించిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిలో భాగంగా భూమికి భూమి, ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మాణాలు,తదితర పనులకు గాను ఏలూరు జిల్లాలో 5 వేలు ఎకరాలు భూమి అవసరం కాగా ఇప్పటికే బుట్టాయిగూడెం,జీలుగుమిల్లి మండలాలు 800 ఎకరాలను గుర్తించడం జరిగిందని అన్నారు.మిగతా 4,200 ఎకరాలకు మండలాలు వారీగా భూ సేకరణపై సమీక్షించగా మరో 600 ఎకరాలు గుర్తించడం జరిగిందన్నారు. భూసేకరణ పనులను ఆగస్టు15 వ తేదీ నాటికి పూర్తి చెయ్యాలని ఆదేశించారు. భూసేకరణ కోసం భూమిని గుర్తించిన తర్వాత ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భూములు గుర్తించిన తర్వాత ఆయా రైతులతో ఆర్డీవో, డిఎస్పి అధికారులు చర్చించి వారి సమక్షంలో గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. భూములకు పరిహారాన్ని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రైతులకు చెల్లించటానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ స్నేహపూరిత వాతావరణంలో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా అధికార యంత్రాంగం మనస్సు పెట్టి పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. యంయస్ యంఇ యూనిట్ల ఏర్పాట్లలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు భూ సేకరణ వేగవంతం చేసి నిర్మాణ పనులకు భూములు అప్పుజెప్పాలని అన్నారు. 4జి మొబైల్ టవర్ ఎయిర్టెల్, జియో,బియస్ యన్ యల్ లకు జనఆవాసాలకు దూరంగా, చుట్టుప్రక్కల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో ఒకటికి రెండుసార్లు పరిశీలించి టవర్సు ఏర్పాట్లకు అనుమతులు మంజూరు చెయ్యాలని అన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచించారు.జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి,అల్లూరి సీతారామరాజు ఐటిడిఏ పివో అపూర్వ భరత్, బచ్చు స్మరణ్ రాజ్, యం.వి.రమణ,యం.అచ్యుత అంబరీష్, స్పెషల్ కలెక్టరు యస్.సరళ వందనం వారి వారి కార్యాలయం ఛాంబర్లు నుండి,జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, సంబంధిత అధికారులు, ఆయా మండలాలు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి - సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య.

ప్రజాభూమి ,వేలేరుపాడు



ఈనెల 23 24 25 తేదీలలో ఒంగోలులో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ప్రజా సమస్యలపై సిపిఐ అనేక పోరాటాలు చేసిన చరిత్ర కలిగిందన్నారు. ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏడాది పూర్తయిన కూటమి ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. స్మార్ట్ మీటర్ల పై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారం చేపట్టాక మరో మాట కూటమి ప్రభుత్వం మాట్లాడుతుందన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సరైన నీటి వసతి లేక ఈ ప్రాంతంలో రైతులు వ్యవసాయం చేయటానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పెద్ద వాగు ప్రాజెక్టు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గిరిజనులు అనేక ఏళ్లుగా సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే వారే లేరన్నారు. పట్టాలు లేకపోవడం వలన గిరిజనులు నష్టపోతున్నారని వెంటనే పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, ఏపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, వేలేరుపాడు కుకునూరు మండలాల కార్యదర్శులు బాడిశ రాము, కొన్నె లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, కుకునూరు నాయకులు కూరాకుల బాబురావు, స్థానిక కార్యవర్గ సభ్యులు మడివి కామయ్య, పిట్ట వీరయ్య, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, బంధం అర్జున్, ఎర్ర మధు, నాగేశ్వరరావు, దేశమ్మ, కరటం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి.

ప్రజా భూమి గండేపల్లి.



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు స్థానిక గండేపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా మంగళవారం ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేపట్టారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ కు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అక్రిడిటేషన్ లు వెంటనే జారీ చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోశాధికారి వెలిది వెంకటరత్నం(బాబులు), ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లూరి ప్రదీప్, గండేపల్లి మండల ప్రధాన కార్యదర్శి నేదూరి శ్రీధర్, ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యులు వట్టూరి వీరబాబు,వల్లభ శెట్టి శ్రీనివాస్, గొల్లవిల్లి అప్పలరాజు(బాబీ), జోడ చైతన్య,కొత్త గళ్ళ శ్రీనివాస్, లంజపల్లి శ్రీను,బూరా విజయకుమార్, శ్రీను,అరుణ పాల్గొన్నారు.

# అదిత్య ఇన్‌స్టిట్యూషన్స్ అథ్లెటిక్స్ ప్రతిభ.

ప్రజా భూమి గండేపల్లి .

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025 కోసం కాకినాడ జిల్లా జట్టులో అదిత్య ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన 25 మంది అథ్లెట్లు ఎంపికయ్యారు.ఈ ప్రతిష్టాత్మక పోటీ ఆగస్టు 9 నుండి 11 వరకు బాపట్లలో జరగనుంది.ఈ ఎంపికా ట్రయల్స్ ఆగస్టు 3 న పెద్దాపురంలోని ఎంఆర్ కాలేజీలో నిర్వహించబడ్డాయి. బాలురు మరియు బాలికల విభాగాల్లో అండర్-14, అండర్-16, అండర్-18, అండర్-20 వయస్సు గల క్రీడాకారులకు ట్రయల్స్ నిర్వహించబడ్డాయి. ఇందులో ఆదిత్య అథ్లెటిక్స్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన 25 మందికి పైగా ఎంపిక కావడం గర్వకారణం గా నిలిచింది అని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రోఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రో ఛాన్సలర్ డా ఎన్ సతీష్ రెడ్డి, డా ఎం శ్రీనివాస రెడ్డి,డీన్ శ్రీ కిషోర్ నేతృత్వంలోని మేనేజ్‌మెంట్, అలాగే ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం తమ అభినందనలను తెలియజేశారు.ఈ ప్రతిభకు ప్రధాన కారణమైన కోచ్‌లైన ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగ శాఖాధిపతి డా ఎన్ రవి, బి అఖిల్, బి దీపిక,జి వి ప్రతాప్ రెడ్డి లకు అభినందనలు తెలిపారు.



# ఏలేశ్వరం రూరల్ మండల భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గ ఎన్నికలు

## ఏలేశ్వరం రూరల్ మండలం అధ్యక్షులుగా నీలి సురేష్.





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

స్థానిక షిరిడి నగరంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన రూరల్ మండల నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలు ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్ అధ్యక్షతన కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు, కాకినాడ జిల్లా మాజీ సైనిక విభాగ కన్వీనర్ కర్రి ధర్మరాజు, ఏలేశ్వరం రూరల్ మండల పూర్వ అధ్యక్షులు కూరాకుల రాజాలు పాల్గొని నూతన కమిటీల ఎన్నికలు నిర్వహించారు. ఈ కమిటీల్లో మండల వైస్ ప్రెసిడెంట్ లుగా కొప్పిశెట్టి సత్యనారాయణ , పతివాడ వెంకటేశ్వరరావు, దాసం. వి.వి సత్యనారాయణ , ఆలేటి నాగేశ్వరరావు, పేకేటి నాగేశ్వరరావు , ఎలుగుబంటి సూరిబాబు మండల జనరల్ సెక్రెటరీలు గాకరెడ్ల యేసుబాబు, పోలినాటి వీవీ సత్యనారాయణ , ముళ్ళ మాధవ్.ఏలేశ్వరం యువ మోర్చ ప్రెసిడెంట్ గా గరిక నాగు, మహిళా మోర్చ ప్రెసిడెంట్ తమరాల సత్యవతి , ఎస్సీ మోర్చ ప్రెసిడెంట్ ఏడిద వీర నాగు , కిసాన్ యువ మోర్చ ప్రెసిడెంట్ కూరకుల బలరాముడు , ఓబీసీ మోర్చ ప్రెసిడెంట్ అలేటి అనిల్ కుమార్, ఎస్ టి మోర్చ ప్రెసిడెంట్ సూర్ల గంగ రాజు ఎన్నుకోవటం జరిగింది.నూతనకార్యవర్గ సభ్యులను ఎన్నుకుని పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రమాణాలను చేయించారు.ప్రాంతాలవారీగా పార్టీ బలోపితం చెయ్యాలని అలాగే నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ శ్రేయస్సు అభివృద్ధిని కాంక్షిస్తూ నూతన ఉత్తేజంతో పనిచేయాలని పూర్వపు జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ ఉమ్మడి వెంకట్రావులు నూతన నాయకత్వాన్ని వహిస్తున్న సభ్యులకు సూచించారు.

## జగంపేట మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా పోంద్రు బాలనాగు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా గుర్రంపాలెం సాగర పేట కి చెందిన బీసీ డీ సగర కులానికి చెందిన పోంద్రు బాలనాగును జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియమించారు. ఈ సందర్భంగా జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలనాగు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మండల పార్టీ ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ వారిని నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ మండల అధ్యక్షులు జీను మణిబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట మండలంలో తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేయడం జరుగుతుందన్న అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కార్యదర్శి పడాల ఈశ్వరరావు, కట్టమూరి రామకృష్ణ, నక్క వెంకటేష్, పోంద్రు అప్పన్న, ముల్కి శివకుమార్, ముల్కి వెంకన్న, ముల్కీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాట్రావులపల్లి లో రక్తదాన శిబిరం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి రాజేష్ జన్మదినం సందర్భంగా కాట్రావులపల్లి యూత్ మరియు రాజేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ కి ముఖ్యఅతిథిగా హాజరైన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. బ్లడ్ క్యాంప్ అనంతరం కాట్రావులపల్లి యూత్ ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని ఎన్ఆర్ఐ రాజేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ కల్లేపల్లి రాజేష్ జన్మదిన సందర్భంగా యూత్ ఏర్పాటుచేసిన బ్లడ్ బ్యాంక్ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని, అన్ని దానాల కంటే రక్తదానం ఒక మనిషి ప్రాణాన్ని నిలబెడుతుందని అన్నారు, ఈ సందర్భంగా కల్లేపల్లి రాజేష్ సేవా కార్యక్రమాలను రమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ యువసేన సతీష్, నల్లల శివ, కాట్రావులపల్లి ప్రసాద్, సుంకర శ్రీను, అడబాల వీరబాబు, మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ, కురుమళ్ళ నాగేశ్వరరావు, గంధం శ్రీను, కనకరాజు తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ


ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు.ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ క్యాంటీన్ ని ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు.ఈ రోజు డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనం స్వీకరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతు గత ఎన్నికల అన్నంతరం ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రారంభించి ప్రతి మంగళవారం నిర్విరామం గా కొనసాగిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ,మాధపు వీరబాబు,కురుమల్ల నాగేశ్వరావు,గంధం శ్రీను,కనకరాజు శ్రీమన్నారాయణ ,కాయల మణికంఠ,పాలెం బాబీ,అంకం ఓం, సత్తి సోమరాజు,అడబాల వీరబాబు,ముత్యాల వెంకట రాజు,డ్రిల్ మాస్టారు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురువారం నుండి పూర్తిస్థాయి లో వైద్య సేవలు ప్రారంభం .

ప్రజా భూమి గండేపల్లి.




ఏడవ తేదీ గురువారం నుంచి గండేపల్లి మండలం జడ్ రాగంపేట శివారు నిర్మించిన నూతన ఆసుపత్రి నుంచి పూర్తిస్థాయి సిహెచ్ వైద్య సేవలు ప్రారంభించనున్నట్లు సిహెచ్ సూపర్డెంట్ డాక్టర్ ప్రణీత్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జగ్గంపేట లోని గుర్రంపాలెం రోడ్ లో ఉన్న జగ్గంపేట సిహెచ్ వైద్య సేవలను నూతనంగా నిర్మించిన జెడ్ రాగంపేటలో నిర్మించిన నూతన ఆసుపత్రి నుంచి సేవలందించినట్లు తెలిపారు. రోగులు ప్రతి ఒక్కరు ఇది గమనించి అధునాతన వైద్య సేవలకు నూతన ఆసుపత్రికి రావలసిందిగా డాక్టర్ ప్రణీత్ సూచించారు.

# డి. రాజపూడి ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఉప్పలపాటి వెంకటేశ్వరరావు (బుల్లె బ్బు)

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట





జగ్గంపేట మండలం డి. రాజపూడి ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఉప్పలపాటి వెంకటేశ్వరరావు (బుల్లె బ్బు) ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రాజపూడి సెంటర్లో గల టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి అక్కడనుండి వందలాది మందితో పాదయాత్రగా రాజపూడి సొసైటీ చేరుకున్నారు. సొసైటీ సీఈవో పిల్లా అప్పారావు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు రిజిస్టర్ బుక్ లో సంతకం బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ ఉప్పలపాటి వెంకటేశ్వరరావు (బుల్లె బ్బు) కమిటీ కమిటీ సభ్యులు చింతల కన్నారావు (జే కొత్తూరు) గండికోట శ్రీను (మన్యం వారి పాలెం) బాధ్యతలు స్వీకరించారు. రాజపూడి గౌరీ శంకర్ కళ్యాణమండపం రేఖ బుల్లి రాజు అధ్యక్షతన సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ ఉప్పలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజపూడి సొసైటీలో రైతుల కు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించి సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ రాజపూడి సొసైటీ 14 కోట్ల టర్న్ అవర్ తో ఆగిపోయిందని దానిని 50 కోట్ల టర్న్ అవర్ వరకు తీసుకొచ్చి రైతులకు రుణాలు మంజూరు చేయాలని, రాజపూడి సొసైటీలో జరిగిన అవకతవకలను సరిచేయాలని చైర్మన్ సూచించారు. సొసైటీని మరింత అభివృద్ధి పనులు నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఆడప భరత్, జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండల పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు, వీరం రెడ్డి కాశీ బాబు, పోతుల మోహనరావు, జడ్పిటిసి తోట గాంధీ, కందుల చిట్టిబాబు, సొసైటీ చైర్మన్లు బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, కందుల కొండయ్య చౌదరి, కంటిపూడి సత్తిబాబు, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాజపూడి సర్పంచ్ బుసాల విష్ణుమూర్తి, బస్వా చినబాబు, తు మ్ కుమార్, కందుల విజయ్, సర్వసిద్ధి లక్ష్మణరావు, బిజెపి నాయకులు కందుల అచ్యుతరామయ్య, జనసేన శివ, టిడిపి అధ్యక్షులు గనిశెట్టి సన్యాసిరావు, అనంతలక్ష్మి, నకిరేడ్డి సూర్యావతి,కమ్మిల వెంకన్నకాపు, కొల్లురామకృష్ణ, పోట్రు కృష్ణ,పోట్రు రాముడు,కేసినిడి శ్రీను, బద్ది సురేష్ గళ్ళశ్రీను,గుడివాడరాజారావు, వల్లెపు అన్నవరం, అప్పన వీరబాబు,బత్తుల వెంకన్న, ముమ్మన దుర్గ చందక రమణ, నంగన శ్రీను,బత్తులగణేష్, కందుల సత్యనారాయణ, పెదగాడ శ్రీను, కందుల పూస కనకాల రామకృష్ణ, కోరాడ అబ్బు,డోకల శివ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను నిషేధించండి : ప్రభుత్వం ఆదానీ విద్యుత్ స్మార్ట్ మెటల్ బిగింపును తక్షణం ఆపాలి

**యూనిట్ 6 పైసల నుండి ఒక రూపాయి పెంచిన విద్యుత్ సుఖాన్ని తగ్గించాలి**
**ఆధుని కంపెనీతో జరిగిన సఖి ఒప్పందాన్ని వెంటనే రద్దు.**
**కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలి**
**సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం వినోద్ మిశ్రా నగర్లో కొవ్వొత్తులతో అంబేద్కర్ విగ్రహం వద్ద మహిళలు నిరసన కార్యక్రమం నిర్వహించారు!ట్రూ అప్ - ఇంధన సర్దుబాటు చార్జీలను తక్షణమే రద్దు చేయాలి!అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణం ఆపాలి. ఇప్పటికే బిగించిన వాటిని తొలగించాలి! అంటూ. సిపిఐ ఎంఎల్ నాయకుడు కోసి రెడ్డి గణేశ్వరరావు. పిలుపు మేరకు సిపిఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా.అఖిలభారత మహిళ సంగం నాయకత్వంలో మహిళలు కొవ్వొత్తులు పట్టుకుని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వ ఆదేశిత విధానాల్లో భాగంగా విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేస్తున్నది. “మేము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని, స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టండి”అని పిలుపిచ్చిన కూటమి నాయకులు నేడు అధికారంలోకి వచ్చాక ఊసరవెల్లి రంగులు మార్చినట్టు మాట మార్చి, గత ప్రభుత్వ విధానాల్నే అమలు చేస్తున్నాయి. ట్రూఅప్,ఇంధన సర్దుబాటు పేరుతో గతంలో వాడిన విద్యుత్ కు ఇప్పుడు చార్జీల భారాలను వేస్తున్నది. కరెంట్ చార్జీలు పెంచడం, స్మార్ట్ మీటర్లు బిగించడం విద్యుత్ వినియోగదారుల అందరికీ అనగా వర్తక, వాణిజ్య, పరిశ్రమ, వ్యవసాయం, చిన్న, మధ్య తరహా, గృహస్తులు అందరికీ ప్రమాదకరమైన చర్య. స్మార్ట్ మీటర్ల బిగింపుకు అయ్యే ఖర్చు కూడా ప్రజల నెత్తినే వేస్తారు. సింగల్ ఫేస్ కు 9వేలు, త్రీ ఫేస్ కు 18వేలు చొప్పున అయ్యే ఖర్చును 93 నెలల పాటు విద్యుత్ వినియోగదారులందరి నుండి వసూలు చేయబోతున్నారు.గత నాలుగు దశాబ్దాలుగా విద్యుత్తు వినియోగం విస్తరించి, ప్రజలకు ఒక నిత్యవసర వస్తువుగా మారింది. ఈ క్రమంలోనే పాలకులు విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకరిస్తూ వచ్చారు. నేడు విద్యుత్ సంస్కరణల పేరుతో ఆ విధానాలను దేశవ్యాప్తంగా వేగవంతం చేస్తున్నారని అన్నారు. గండేటి నాగమణి మాట్లాడుతూ విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు లాభాలను చేకూర్చి, ప్రజలపై భారాలను మోపేందుకే ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల వరలక్ష్మి గుమ్మడి పాదాలమ్మ గోనాపు సాయి పల్లపాసుందరి దుఃఖ నూకమ్మ. పల్లి బోయిన లోవ ప్రసాదు ఇంజుమల్ల అప్పలరాజు కొంతంసోమరాజు. తదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు

అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణం ఆపాలి.బిగించిన స్మార్ట్ మీటర్లను తొలగించాలి. ట్రూ అప్-ఇంధన సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలి. యూనిట్ కు 0.06 పైసల నుండి 1రూ,,(100 పైసలు) కు పెంచిన విద్యుత్ సుంకాన్ని తగ్గించాలి. ప్రజలకు ప్రమాదకరమైన విద్యుత్ సంస్కరణలు, చట్ట సవరణలను నిలిపివేయాలి. అదానీ కంపెనీతో జరిగిన సెకీ ఒప్పందాలను రద్దు చేయాలి. కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసినట్లు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు వద్దంటూ కరెంట్ ఆఫీస్ వద్ద ధర్నా.

**సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు పిలుపు**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద స్మార్ట్ మీటర్లు వద్దంటూ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా విద్యుత్ చార్జీలు పెంచమంటూ కల్లబొల్లి మాటలు చెప్పి పదేపదే విద్య చార్జీలు పెంచుతుందన్నారు. ఈ కోవలో మునిగే నక్కపై తాటి పండు పడ్డట్టు అంబానీ, అదాని వ్యాపారాలకు దేశాన్ని దోచిపెట్టెకు మోడీ ప్రభుత్వం మరో పథక రచన చేసి స్మార్ట్ మీటర్ల పేరిట ఆదానీకు కాసులు కురిపించే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇప్పటికే పెరిగిన విద్యుత్ చార్జీల భారం ప్రజలపై ఉండగా ఆ భారాన్ని మరింత ఎక్కువగా స్మార్ట్ మీటర్ల పేరిట ప్రజల జేబులకు చిల్లు పడే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడితే కేంద్రం నుండి దండిగా నిధులు విడుదలవుతాయని ప్రజలనుకుంటుంటే మోడీ స్నేహితుడు ఆదానికి దోచిపెట్టడానికి స్మార్ట్ మీటర్ల వ్యాపారానికి తెరదీశారన్నారు. ఇది ఇలానే ఉంటే ఆంధ్ర రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే మీ రాజకీయ రంగులు బయటపడుతున్నాయని ఆయన యద్దేవా చేశారు. ఇదిలానే ఉంటే ప్రజా ఉద్యమాలు చవిచూడాలంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు, కార్యకర్తలు అంతిరెడ్డి నాగమణి, ఖండవెల్లి రాజు, కుమ్మకూరి ఏగిలియ్య, కే నాగరాజు, దడాల వీరులు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి సుభాష్ కి మహాత్మా గాంధీ జాతీయ అవార్డు 2025 అవార్డు ప్రదానం చేసిన శ్రీ ఫౌండేషన్


ప్రజా భూమి శంఖవరం



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలం వజ్రకూటం గ్రామ మాజీ సర్పంచ్,ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడైన కీర్తి సుభాష్ కి అరుదైన గౌరవం దక్కింది.79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా విశాఖపట్నం ద్వారకానగర్లో ఉన్న పౌర గ్రంధాలయం నందు శ్రీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సమాజంలో పేద ప్రజలకు,వివిధ రంగాలలో సేవ చేస్తున్న వారిని గుర్తించి అవార్డులు ప్రదానం చేశారు.అందులో భాగంగా గ్రామంలో చేసిన పలు సేవా కార్యక్రమాలను గుర్తించి శ్రీ ఫౌండేషన్ వారు న్యూఢిల్లీకి చెందిన నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు గురుదేవ్ జి చేతుల మీదుగా కీర్తి సుభాష్ కి ఘన సన్మానం చేసి మహాత్మా గాంధీ జాతీయ అవార్డు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కీర్తి సుభాష్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని,ఈ అవార్డు నాపై సేవా కార్యక్రమాలు చేయడానికి మరింత బాధ్యత పెంచిందని అన్నారు.ఈ సందర్భంగా కీర్తి సుభాష్ కి పలువురు రాజకీయ ప్రముఖులు,శ్రేయోభిలాషులు, సన్నిహితులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# జర్నలిస్టుల సమస్యలపై ఇంచార్జ్ తహసీల్దార్ కి వినతిపత్రం..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కమిటీ, స్వాతి ప్రసాద్ ఆదేశాల మేరకు ఏలేశ్వరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ చౌక్ సెంటర్ నుండి ప్రధాన రహదారి మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఇంచార్జ్ తహసీల్ధార్ పొన్నాలుకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల డిమాండ్స్ డే ని పురస్కరించుకుని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు స్వర్ణ పూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్లు జారీ చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుంద న్నారు. అక్రిడేషన్లు లేకపోవడంతో జర్నలిస్టులు పలు సదుపాయాలు పొందలేక పోతున్నారని చెప్పారు. పాత అక్రిడేషన్ల గడువును పలుమార్లు పొడిగిస్తూ కొత్త అక్రిడే షన్లు జారీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. దీనితో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ లేకపోవడమే కాకుండా వారికి ఆరోగ్య బీమా, ఇతర సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న జర్నలిస్టులకు ఇప్పటికీ కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే మూడు విడతలుగా అక్రిడేషన్ల గడువు పొడిగించుకుంటూ వచ్చినట్లు వివరించారు. ఆగస్టు 31తో మరోసారి గడువు ముగిస్తుందని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం, పక్కా గహ నిర్మాణం, ఆరోగ్య భీమా తదితర సౌకర్యాలు కల్పించాలని జర్నలిస్టులు కోరారు. ఈ కార్యక్రమంలో కుంపట్ల ప్రసాద్,సాలా మల్లికార్జునరావు, మువ్వల శ్రీను, పారేపల్లి గంగా ప్రసాద్, దాసరి కృష్ణ, గొల్లపల్లి రాజబాబు, పోతుల లావరాజు, ఆకుల శివాజీ, రాచర్ల రమేష్, శిడగం మాధవ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ పాతరూట్ నే కొనసాగించాలి రైతులు వినతి

ప్రజాభూమి అమలాపురం



కోటిపల్లి – నరసాపురం రైల్వే లైనుకు సంబంధించి పాత రైల్వే లైన్ రూట్ నే కొనసాగించాలని పలు గ్రామాలకు చెందినరైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం రూరల్ మండలం కామనగరువు, చిందాడగరువు, రోళ్ళపాలెం గ్రామాల రైతులు జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. గతంలో భట్నవిల్లి పేరూరు మీదుగా రైల్వే లైన్ వేసేందుకు పనులు ప్రారంభించారని ప్రస్తుతం దానిని మారుస్తూ కొత్త లైన్ కు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆకారణంగా రైతులు గ్రామస్తులు నష్ట పోవలసివస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ గోడును విన్నవించుకుని వినతి పత్రం అందజేశారు .

## అనాథరైజేడ్ లేఅవుట్ల క్రమబద్ధీకరణ సద్వినియోగం చేసుకోండి
### అమ్ముడా చైర్మన్ స్వామి నాయుడు

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా అముడా పరిధిలో చాలా అనధికార లేఔట్లు ఉన్నాయని వాటి క్రమబద్ధీకరణ చేపట్టేందుకు అవకాశం ఇవ్వడం జరిగిందని అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు అన్నారు. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ పై లైసెన్స్ సర్వేయర్లు, ఇంజినీర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. 90 రోజులు పాటు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అనాథరైజ్డ్ లేఅవుట్లో ప్లాట్ కొన్నవారు ఉపయోగించుకోవాలని స్వామి నాయుడు అన్నారు. ప్లానింగ్ ఆఫీసర్ ఎ.సత్యమూర్తి మాట్లాడుతూ ఎల్. ఆర్. ఎస్. పథకం పై అన్ని రూల్స్ గురించి దరఖాస్తు చేయు విధానం పై విపులంగా వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనెలా చెయ్యాలని, ఈ పథకం లో దరఖాస్తు చేయుటకు చివరి తేదీ అక్టోబర్ 24 అని అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ పి. ఉమామహేశ్వరరావు అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చిట్టిబాబు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## శక్తి ప్రోగ్రాంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాభూమి అమలాపురం




మహిళలకు రక్షణ కల్పించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న శక్తి యాప్ పట్ల అవగాహన పెంచుకోవాలని అమలాపురం డి ఎస్ పి ప్రసాద్ అన్నారు. శక్తిప్రోగ్రాంలో భాగంగా అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం శక్తి ప్రోగ్రాంపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్ఎం ఎల్ రాణి అధ్యక్షత వహించగా డి.ఎస్.పి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం శక్తి ప్రోగ్రాంను అమలు చేస్తుందని వివరించారు. పిల్లలపై లైంగిక వేధింపులు అరికట్టేందుకు, సైబర్ నేరాలను నియంత్రించేందుకు వరకట్నం గృహ హింస వేధింపుల నుండి బయటపడేందుకు మహిళల అక్రమ రవాణాను నిరోధించేందుకు ఈ శక్తి యాప్ ఎంతగానో దోహదపడుతుందని డీఎస్పీ చెప్పారు. ఈ శక్తి యాప్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్ ఎస్సైలు శేఖర్ బాబు గంగాభవాని, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చేతిలో ప్రభుత్వం కార్యక్రమం

ప్రజా భూమి గండేపల్లి



మన మిత్రా ప్రచారం కార్యక్రమములో భాగంగా మండల కేంద్రమైన గండేపల్లి పంచాయతీ నందు మంగళవారం ప్రజల చేతిలో ప్రభుత్వం కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దాపురం డివిజన్ డెవలప్మెంట్ అధికారిణి ఎం శ్యామల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లం రెడ్డి రామకృష్ణ, ఎంపీడీఓ కర్రి చంద్రరావు, పంచాయతీ కార్యదర్శి ఫణింద్ర కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పిఠాపురం నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే అసోసియేషన్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. మంగళవారం పిఠాపురం ఎమ్మార్వో కార్యాలయం వద్ద జర్నలిస్టులు దినోత్సవం సందర్భంగా జర్నలిస్టుల ఎదుర్కొంటున్న డిమాండ్లతో ఆందోళన చేపట్టారు. జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులను రెన్యువల్ చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీనియర్ రిటైర్మెంట్ జర్నలిస్టులకు పెన్షన్లు మంజూరు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మార్వో కార్యాలయ పరిపాలన అధికారిని సూపర్డెంట్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.కనకరాజు,కే. రాంబాబు, ఎం.గంగా గణేష్, రఘు, బి.సుబ్రహ్మణ్యం,వి.రామకృష్ణ, ఫణీంద్ర,ఎం.రామకృష్ణ,చిన్ని ఏపీయుడబ్ల్యూజే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి గ్రామ జనసేన నాయకుల తోర్పటుతో సిమ్మ అబ్బులు కుటుంబానికి ఇంటి నిర్మాణానికి శ్రీకారం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్రఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోనీ వెల్దుర్తి గ్రామ శివారు కొత్త సింహాద్రిపురం గ్రామంలో సిమ్మ అబ్బులు కుటుంబ సభ్యులు జనసేన పార్టీ ఇన్చార్జి మరెడ్డి శ్రీనివాసరావు జనసేన పార్టీ కార్యాలయంకి వెళ్లి వారి యొక్క జీవన విధానాన్ని వారి యొక్క ధీన స్థితిని వారికి తెలియజేశారు. ఇన్చార్జి మరెడీ శ్రీనివాసరావు వెంటనే స్పందించి తక్షణమే ఆర్థిక సాయం అందించి,పవన్ కళ్యాణ్ కు వివరించడం జరిగిందని,ఆయన ఆదేశాలతో ఇంటిని నిర్మిస్తాం అని వారికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వాళ్ళకి కుటుంబానికి ధైర్యం చెప్పి అక్కడ దగ్గర ఉండి ఇంటిపనులు చేపట్టాలని జనసేన పార్టీ నాయకులైన యేనుగంటి హరిబాబు,గోపు సురేష్ డా.బి.ఎన్.రాజ్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యేనుగంటి హరిబాబు,గోపు సురేష్,డా.బి.ఎన్.రాజ్ జన సైనికులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు సంబంధించి స్నానఘట్టాలు మౌళిక వసతులపై అంచనాలు రూపొందించాలి
### అధికారులను ఆదేశించిన కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



2027లో రానున్న పుష్క రాలకు జిల్లాలో ఉన్న స్నాన ఘట్టాల మరమ్మ తులు నూతన స్నాన ఘట్టాలు ఎంపిక వంటి బేసిక్ మౌలిక వసతులపై నియోజకవ ర్గాల వారీగా అంచనాలను రూపొందించి సమర్పించా లని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశిం చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఆర్డీవోలు జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి రానున్న పుష్కరాలు నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు బేసిక్ మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలవనరుల శాఖ స్నాన ఘ ట్టాల అభివృద్ధికి, పి ఆర్ స్నాన ఘట్టాల వద్దకు వెళ్లే అప్రోచ్ సిసి రోడ్లు బిటి రోడ్లు, తాత్కాలిక పిండ ప్రధాన షెడ్లు పుష్కర నగర్ ఏర్పాట్లు, పిండ ప్రధాన షెడ్లు మహిళలు దుస్తులు మార్చుకునే షెడ్లు దైవద ర్శనాలకు స్నాన ఘట్టాలకు వెళ్లే మార్గాలలో సైనింగ్ బోర్డులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు అందుకు అవసరమైన అంచనా లన్నింటినీ నియోజకవర్గాల వారీగా డూప్లి కేషన్ కు ఆస్కారం లేకుండా శాఖలు చేపట్టా ల్సిన అన్ని అంశాలపై అంచనాలను రూపొందిం చాలన్నారు. నదీ తీర ప్రాంతంలో ప్రముఖ దేవాలయాల లో దర్శన ఏర్పాట్లు డార్మెట్రీలు లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలను భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కల్పించాల న్నారు. మత్స్యశాఖ బోట్లను గజ ఈతగాళ్లను నియమించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు త్రాగునీటి, వసతితో పాటు తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలన్నారు జిల్లా పంచాయతీ అధికారి ఎంపీడీవోల సమన్వయం తో పారిశుద్ధ్యం ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలన్నా రు ఏపీ ఈపీడీ సీఎల్ అధికారులు లో వోల్టే జ్ సమస్యలు ఉత్పన్నం కా కుండా అదనపు ట్రాన్స్ఫ ర్మర్లు ఏర్పాటు చేసుకోవడం తో పాటుగా విద్యుత్ సరఫ రాకు ప్రత్యా మ్నాయ ఏర్పాట్లను చేపట్టాలన్నా రు. ఈ విధంగా 11 శాఖలు నిర్దేశిత పారామీటర్ల వారీగా ప్రతిపాదనలు రూపొందిం చాల్సి ఉంటుందన్నారు. ప్రముఖ దేవాలయాలు కోనసీమ జిల్లాలోని ఉన్నాయని పుష్కర సమయంలో భక్తులు తాకిడి పెరిగేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు ఆ దిశగా గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ స్థాయిలో ఏర్పాటులు చేప ట్టాలన్నారు. పుష్కరాలలో హోలీ డిప్, పిండ ప్రధానం, దైవ దర్శనం చాలా ముఖ్య మైన అంశాలుగా గుర్తించా లన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారి వాహనాలు ఓవర్ లోడింగ్ లేకుండా వేగ నియంత్రణ చర్యలు తోపాటు ఇంటిగ్రేటెడ్ చెక్పోస్టులు పోలీసు ఇతర శాఖల సమన్వయంతో నిర్వహించి భక్తుల భద్రత పరంగా చర్యలు చేపట్టా లన్నారు. ముఖ్యమైన రోడ్లు స్నాన ఘట్టాల వద్ద మరి యు దైవదర్శనాల క్యూ లైన్ లో వద్ద బారికేడింగులు ఏర్పాటు పై అంచనాలుఆర్ అండ్ బి అధికారులకు సూ చించారు. మద్యం పుష్కర సమయంలో విక్రయించ కుండా చర్యలు చేపట్టడం తో పాటు తాత్కాలిక ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాలపై ఆహార కల్తీ అధికారులు నిత్యం తనిఖీలు నిర్వహించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి డిఆర్ఓ కే మాధవి పి శ్రీకర్ డి అఖిల జలాసా అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లను పెట్టొద్దు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ బారాలను మోపొద్దు
### మాజీ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు

ప్రజాభూమి అమలాపురం



విద్యుత్ స్మార్ట్ మీటర్లను పెట్టొద్దని ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ బారాలను వ్యతిరేకించాలని, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలనె డిమాండ్లతో సిఐటియు ఎఐటియుసి వ్యవసాయ కార్మిక సంఘం ఏపి రైతుసంఘం రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం అమలాపురం విద్యుత్ ప్రధాన కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి గోదావరి జిల్లాల మాజీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగానే ఈ విద్యుత్ చార్జీల ఒప్పందాల పైన ప్రజలపై భారాలు వేస్తున్నటువంటి చార్జీలు తగ్గించాలని, అప్పటి శాసనమండలంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల తరఫున ప్రస్తావించామని గత ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తుందని అధిక విద్యుత్ ఛార్జీలు పెంచుతుందని వాటిని తగ్గించాలని బాదుడే బాదుడు అని పిలిపిచ్చి వ్యతిరేకించిన నేటి కూటము ప్రభుత్వం నారా లోకేష్ ఇప్పుడు అదే ఒప్పందాలను కనీసం మార్పు చేయకుండా అమలు చేస్తున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .అదాని కంపెనీలు సెకీ తో చేసుకున్న ఒప్పందాలను తక్షణం రద్దు చేయాలని ,ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవటానికి ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి. అదానీ కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి, కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నది. ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు, విధానం మార్పు. విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు కార్పొరేట్లకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్రలో ఇది ఒక అడుగు. ఏపీ రైతు సంఘం కార్యదర్శి దేగా ప్రభాకర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 9 సార్లు కరెంటు చార్జీలు పెంచి, రూ.32 వేల కోట్లు ప్రజలపై భారం వేసిందని, ఇక బాదుడు ఉండదని చెప్పి టిడిపి,బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగల కొట్టండని లోకేష్ కూటమి నేతలు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెంవెంకటేశ్వరావు సిపిఐ జిల్లా కార్యదర్శి దేవరాజేంద్ర ప్రసాద్ ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే సత్తిబాబు సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం నాయకులు మామిడిశెట్టి వెంకటేశ్వరరావుతదితరులు మాట్లాడుతూ ప్రజలపై భారాలను మోపుతూ కార్పొరేట్లకు వరాలు కురిపిస్తున్నారని వారు ఆరోపించారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు వాసంశెట్టి సత్తిరాజు సఖిలే సూర్యనారాయణ పాము బాలయ్య నిమ్మకాయల వెంకటేష్ కే శంకర్ పూటాల వెంకటేష్ మోక శ్రీనివాసరావు కె. శంకర్, శీలం వెంకటేష్ కాళ్ల బీమరాజు,గూడాల వెంకట రమణ ,ఒలిశెట్టి శంకర్,జి.మురళీ తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా 43 మంది బాధిత లబ్ధిదారులకు వైద్య సేవలు నిమిత్తం రూ.30,31,151

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒక ఎల్ వోసీ లెటర్ అందజేత**
**పేద ప్రజలకు విద్య, వైద్యం పూర్తి స్థాయిలో అందేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్న మంత్రి దుర్గేష్**
**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు



సీఎంఆర్ పేదలకు వరమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా 43 మంది బాధిత లబ్ధిదారులకు వైద్య సేవలు నిమిత్తం రూ.30,31,151 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒక ఎల్ వోసీ లెటర్ నిడదవోలు మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. అందులో 42 మంది లబ్ధిదారులకు రూ. 23,31,151 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రూ.7 లక్షల విలువైన ఎల్ వోసీ సిఫారసు లెటర్ ను రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అందించారు. ఇప్పటివరకు 12 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గంలో 235 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, ఎల్ వోసీల ద్వారా రూ.2,14,74,593 ల లబ్ధి చేకూర్చామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. దీన్ని బట్టి చూస్తే పేద ప్రజల ఆరోగ్యం గురించి కూటమి ప్రభుత్వం ఎంత తపన పడుతుందో ఈ అంకెలు నిదర్శనమన్నారు. పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ సంజీవని లాంటిదని, పేదలకు సీఎంఆర్ఎఫ్ తో భరోసా కలుగుతుందని, నిరుపేదల ప్రాణాలు కాపాడుతోందని వెల్లడించారు. రాష్ట్రంలో పేద ప్రజలకు విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని మంత్రి దుర్గేష్ అన్నారు. నిరంతరం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆరోగ్యం విషయంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమకు దరఖాస్తు అందిస్తే తాము సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తులు చేరవేస్తామని తద్వారా ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ ప్రజలకు సూచించారు. ఇది నిరంతర ప్రక్రియని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పంపిణీ కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు అండగా ఉంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి కందుల దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న అనంతరం బాధిత లబ్ధిదారులు సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆగస్టు 15 లోపు బంగారు కుటుంబాల మ్యాపింగ్ పూర్తి చేయండి

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల సాధన కోసం భాగస్వామ్యం కావాలి**
**పేదరిక నిర్మూలనే లక్ష్యంగా 'పిఫోర్' కార్యక్రమం పురోగమించాలి**
**- కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఆగస్టు 15 లోపు బంగారు కుటుంబాల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి పి 4 సర్వే పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, 2029 నాటికి పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పి.4 కార్యక్రమం ద్వారా సమాజంలోని ఆర్థిక అసమానతలను తగ్గించి, పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 66 వేల బంగారు కుటుంబాలను గుర్తించాల్సిన లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు 60 వేల కుటుంబాలను గుర్తించామన్నారు. ఆయా కుటుంబాలను ఐదు వేల కుటుంబాలకు మార్గదర్శకులను మ్యాపింగ్ చేశామని తెలిపారు. మిగిలిన బంగారు కుటుంబాలను కూడా ఆగస్టు 15 లోపు గుర్తించి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు బిఫోర్ "నీడ్ బేస్డ్" సర్వేను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల సమన్వయంతో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి 25 కుటుంబాలకు ఒక గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందిని నియమించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని, నెలలో మూడుసార్లు ముఖ్యమంత్రి స్వయంగా సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో మ్యాపింగ్ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, క్షేత్ర స్థాయిలో సిబ్బందికి తగిన మార్గదర్శకం చేయాలని సూచించారు.

బొమ్మూరు లోని కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇతర జిల్లా అధికారులతో కలిసి ఈ కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి టి. సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ భాస్కర్ రెడ్డి, సీపీఓ ఎల్. అప్పలకొండ, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక, డిఎల్డీవో పి వీణా దేవి, ఏ. స్లీవా రెడ్డి, డి ఐ పి ఆర్వో కె. లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## దివ్యాంగులు, వయోవృద్ధులు సహాయ పరికరాలను సద్వినియోగపరుచుకోవాలి

### బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

బద్వేల్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దివ్యాంగులు, వయోవృద్ధులు కోసం సహాయ పరికరాలను సద్వినియోగపరుచుకోవాలని బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పోరుమామిళ్ల ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో కలసపాడు, పోరుమామిళ్ల, అవధూత కాశినాయన మండలం అర్హులైన వారు హాజరుకాగా ముఖ్యఅతిథిగా బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సహాయ పరికరాలను అందిస్తుందని వాటిడి ప్రతి ఒక్కరూ అర్హులైన వారు సద్వీగపరచుకోవాలన్నారు. ఇప్పటికే 1100 మంది దరఖాస్తు చేసుకున్నారని ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే బద్వేల్ పార్టీ కార్యాలయంలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. వాటిని కడప కలెక్టరేట్లో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి పర్సనల్ పిఏ బిజివేముల రాజశేఖర్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెడకు విద్యుత్ వైర్లు బిగించుకొని నిరసన తెలిపిన అఖిలపక్షం




ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణంలో స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అఖిలపక్ష ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డౌన్ డౌన్ అంటూ నినాదంతో విద్యుత్ కార్యాలయం వరకు నిరసన తెలియజేసి. ఏడి రవిచంద్ర కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అన్వర్ భాష ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మనోజ్ కుమార్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విద్యుత్ చార్జీలు స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలని వారు కోరారు. అలాగే కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, గతంలో పనిచేసిన వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచితే, .రాష్ట్రంలో విద్యుత్తు చార్జీలు ఎక్కువగా పెంచి పేదలపై భారాన్ని మోపడం తగదని వారు మండిపడ్డారు. ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలు పేరుతో జనం నుండి వసూలు చేసే విధానాన్ని సంస్కరణలో భాగంగా టిడిపి ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిందని అక్రమ ఒప్పందాలు అవినీతి చర్యలతో ఖర్చులు పెంచి ప్రజల నుండి ఈ సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం అన్యాయం, ప్రతినెల అదనంగా 40 పైసల ఇంధన సర్దుబాటు చార్జీల బాదుడు సాగుతూనే ఉంది ఈ ఒక్క సంవత్సరంలోనే 2007 కోట్లు అదనపు భారం వేశారని ఒకవైపున మిగులు ఉందని చెబుతూనే అదనపు సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని వ్యాపారులు చిన్న పరిశ్రమలపై విద్యుత్తు సుంకం యూనిట్కు ఆరు పైసల నుండి 100 పైసలు కు వైసిపి ప్రభుత్వం పెంచింది కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ, సఫా, వీరయ్య, చాంద్ భాషా, గురమ్మ, షాహిదా, జ్యోతి, ఆదెమ్మ, సిపిఎం నాయకులు గౌసియా, శ్రీను, రఫాయల్, రాజు, లోర్దు మేరీ,, వ అధిక సంఖ్యలో మండల నాయకులు ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్, ఏఐటీయూసీ, ఇన్సాఫ్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి ఎస్టియు డిమాండ్




ప్రజాభూమి పోరుమామిళ్ల :

2023 వ సంవత్సరం జూలై నుండి రావలసిన 12వ పి.ఆర్.సిని ప్రభుత్వం ప్రకటించక కాలయాపన చేయడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వెంటనే ప్రభుత్వం 30% మధ్యంతర భృతిని విడుదల చేయాలని ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్ర సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు. సుబ్రమణ్యం, రాష్ట్ర కౌన్సిలరు ఓ.చంద్రహాసరెడ్డి డిమాండ్ చేశారు .నిన్నటి రోజున రాష్ట్ర సచివాలయంలోని అన్ని శాఖల ఉద్యోగస్తులకు బేసిక్ పే లో 24% హెచ్.ఆర్.ఎ మరో ఏడాది పొడిగించడం సంతోషించదగ్గ విషయం .అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామ్యమైన మిగిలిన ఉద్యోగ ఉపాధ్యాయులకు కూడా వెంటనే ఐదు డిఏలు విడుదల చేయాలని , పిఆర్సీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎస్ ఉద్యోగస్తులకు 2018 జూలై 2019 జనవరి డిఏ బకాయిలు విడుదల చేయాలని ,అదేవిధంగా 2022 సంవత్సరం నుండి లీవ్ ఎన్ క్యాష్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని వెంటనే ప్రభుత్వం స్పందించి పొజిషన్ ఐడీలు ఏర్పాటు చేసి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రీజనల్ కన్వీనర్ వీవీ కృష్ణారెడ్డి ,ఎస్ టి యు నాయకలు పుల్లా రెడ్డి, గురవయ్య, రామక్రిష్ణారెడ్డి, సుబ్బారెడ్డి ,నారాయణ రెడ్డి,శ్రీనివాసులు, శివ ప్రసాద్ రెడ్డి,రఘురామిరెడ్డి.సిద్దారెడ్డి, జయసింహ, పీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## రైతంగంపై చంద్రబాబు ప్రభుత్వం పగ పట్టింది ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

రైతాంగంపై చంద్రబాబు ప్రభుత్వం పగబట్టింది. నిన్ననే చంద్రబాబు తన మనసులో మాట బయటపెట్టినట్టుగానే ఆయన పాలన సాగుతోంది. చంద్రన్న ఉన్నంత వరకు రైతుకు భరోసా ఉండదు.. ఉండబోదు.. ఇది నా ప్రామిస్ అంటూ నిన్న ప్రకాశం జిల్లా దర్శిలో చంద్రబాబు తన మనసులోని మాటను బయటపెట్టేశారు. తన పాలన కూడా అందుకు తగ్గట్టుగానే ఉంది. 2. వ్యవసాయాన్ని సంక్షోభంలో కూరుకుపోయేలా చేస్తూ చంద్రబాబు అన్నదాతల ఉసురు తీస్తున్నారు. మా ప్రభుత్వంలో ఐదేళ్లూ వైయస్సార్ రైతు భరోసా ఏటా రూ.13,500 అందించి అన్నదాతకు తోడుగా నిలిచిన పరిస్థితులు ఇప్పుడు లేవు. లక్షణంగా కొనసాగుతున్న రైతు భరోసా పథకాన్ని ఆపిన దుర్మార్గుడు చంద్రబాబు. రెండో ఏడాది ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు దాటిపోయింది. ఇప్పుడు రెండేళ్లకు రూ.40 వేలకు గానూ రూ.5 వేలే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అది కూడా 7 లక్షల మంది అన్నదాతలకు అన్నదాత సుఖీభవ వర్తింపజేయకుండా ఎగ్గొట్టిన పాపాత్ముడు చంద్రబాబు. 3. ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతన్నకు చంద్రబాబు ప్రభుత్వం కనీస చేయూత ఇవ్వడం లేదు. రాష్ట్రంలో అన్నదాత పరిస్థితి వ్యవసాయం చేసి చేతులు కాల్చుకున్నట్టుగా తయారైంది. ప్రకృతి విపత్తులను, తెగుళ్లను ఎదుర్కొని పంటలు పండిస్తే సర్కారు నుంచి కనికరం లేదు. మొదటి ఏడాది రైతు భరోసా పూర్తిగా ఎగ్గొట్టడంతో అధిక వడ్డీలకు అప్పోసప్పో చేసి పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో సాగు చేస్తున్న పంటలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు అని పేర్కొన్నారు.

## అంగన్వాడీలకు మెరుగైన మొబైల్ ఫోన్లు అందించాలి



ప్రజాభూమి, వేంపల్లె

ప్రస్తుతం తమ వద్ద ఉన్న మొబైల్ ఫోన్లకు నెట్ వర్క్ సక్రమంగా పని చేయడం లేదని, వెంటనే నెట్ వర్క్ సక్రమంగా ఉన్న మొబైల్ ఫోన్లను అందించాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు సరస్వతీ, ప్రభావతి, శైలజా, శాంత, లక్ష్మిదేవి లు పేర్కొన్నారు. అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలోని సిడిపిఓ టైబుల్ పైన అంగన్వాడీ వర్కర్లందరూ తమ ఫోన్లను పెట్టారు. అలాగే ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు పని చేయని సెల్ ఫోన్లు మాకు వద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఫోన్లకు నెట్ వర్క్ సక్రమంగా అందకపోవడంతో తీవ్రమైన అంతరాయం ఏర్పడుతున్నదని చెప్పారు. తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే అంగన్వాడీ వర్కర్లకు మెరుగైన మొబైల్ ఫోన్లను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులివెందులలో పట్టు కోల్పోతున్న వైకాపా: వైసీపీని నమ్మే స్థితిలో పులివెందుల ప్రజలు లేరు

### ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే మా పార్టీలోకి చేరుతున్నారు :మారెడ్డి భరత్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండల జడ్పీటీసీ ఉప ఎన్నిక వేళ వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు ఊపందుకున్నా యి మంగళవారం పులివెందుల మండలం నల్లపు రెడ్డి పల్లె గ్రామానికి చెందిన వైసీపి నాయకుడు ఓబుల్ రెడ్డి , ఆధ్వర్యంలో పులివెందుల తెలుగు దేశం కార్యాలయంలో మారెడ్డి జయభరత్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆయన ఆహ్వానించారు .ఈ సందర్భంగా పార్టీలో చేరిన ఓబుల్ రెడ్డి ఆయనకు సంబంధించిన వారు మాట్లాడుతూ పులివెందుల అభివృద్ధిపై వైసీపీకి చిత్తశు ద్ధి లేదని ఐదు ఏళ్ళు అధికారంలో ఉన్నా కూడా పులివెందులను జగన్మో హన్ రెడ్డి పట్టించుకోలేదు అన్నారు. పులివెందుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో చేస్తుంది అన్నారు. యర్రబల్లె చెరువుకు ఉన్న దీర్ఘకాలిక సమస్యను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి 48 గంటల్లోనే పరిష్కరించాడు అన్నారు. పులివెం దుల అభివృద్ధి బీటెక్ రవి తోనే సాధ్యమని బీటెక్ రవి నాయకత్వంలో పని చేసేందుకు మేము స్వచ్ఛందంగా వైసీపీ నుంచి టీడీపీలో చేరామని తెలిపారు. నల్లపురెడ్డి పల్లె, నల్లగుండు వారి పల్లె, తదితర ప్రాంతాలలో బోర్లలో నీళ్లు అడుగంటి పోయాయన్నారు. ఈ విషయం తెలుసుకున్న బీటెక్ రవి అధికారులతో మాట్లాడి నీటి సమస్యను తీర్చారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల ను నెరవేర్చుకుంటూ రావడంతో సూపర్ సిక్స్ పథకాల కు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగింద న్నారు. బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతా రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకట రామిరెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.


## పంటల బీమా గడువు ఆగష్టు 14 వరకు పొడిగింపు :వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

ఎర్రబల్లి 2 రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులతో ఏవో చెన్నారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రైతుల సంక్షే మం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పంటల బీమా రైతులకు ధీమా అని తెలిపారు. 2025 ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకొనుటకు అనుమతి (నోటిఫైడ్) పొందిన పంటలకు పంటల బీమా ప్రీమియం చెల్లించాలని రైతులను కోరారు. దిగుబ డి ఆధారిత పంటల బీమా పథకం (పిఎం ఎఫ్ బి వై) కింద కేటాయించిన పంటలు వరి,, జొన్న,, కంది, మినుము, , పసుపు, ఉల్లి పంటలకు గతంలో జులై 31 తేదీ లోపల వున్న పంటల బీమా ప్రీమియం గడువును ఆగష్టు 14 వ తేదీ వరకు పొడిగించడమైనది అని తెలిపారు. వరికి ఎకరానికి రూ 84, జొన్నకు రూ38, కందికి రూ36, మినుము కు రూ 38, ఉల్లికి రూ90, పసుపు కు రూ 180 ప్రీమియం అమౌంటును రైతులు ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మీద బీమా ప్రీమియం అమౌంట్ ని మీ సేవ కేంద్రం లొ చెల్లించాలని తెలిపారు. బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతుల ఇన్సూరెన్స్ ప్రీమియం అమౌంటు గడువును ఆగష్టు 31 వరకు పొడిగించడమైనది అని తెలిపారు. బ్యాంకుల్లో రుణాలు పొందని రైతులు ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రం సిబ్బంది ని సంప్రదించి వారిచే పంట ధ్రువీకరణ పత్రం తీసుకొని భూమి పాసుబుక్, ఆధార్ కార్డు , బ్యాంకు పాసుబుక్ ని తీసుకొని మీసేవ కేంద్రం లో సమర్పించి పంటల బీమా ప్రీమియం అమౌంట్ ను ఆగష్టు 14 వ తేదీ లోపల చెల్లించాల న్నారు. రైతులు సాగు చేసిన పంటలకే పంటల బీమా ప్రీమియం చెల్లించి పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కూడా చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఫసల్ బీమా పథకం పంట నమోదు తో లింకు చేయబడినది. పంట నమోదు ఈ క్రాప్ బుకింగ్ కాకపోతే ఫసల్ బీమా పథకం వర్తించదు అని రైతులు గమనించాలి అని తెలిపారు. అనంతరం గ్రామములో కంది పంట సాగు చేసే రైతులకు ఉచితంగా కంది మినీ కిట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కందుల మినీ కిట్లు కావలసిన రైతులు రైతు సేవా సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరిన మండల నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

ఆగస్టు 12వ తేదీ జరగబోవు జడ్పిటిసి ఉప ఎన్నిక ల్లో భాగంగా వైకాపా నాయకుడు ఓబుల్ రెడ్డి, వైకాపా పార్టీని వీడి టిడిపి మాజీ పట్టణ అధ్యక్షు డు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇస్తున్న పథకాలకు ఆకర్షితులై వైకాపా పార్టీని వీడి టిడిపిలో చేరడం జరిగిందన్నారు. పులివెందుల టిడిపి ఇన్చార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సతీమణి మారెడ్డి లతారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. వైకాపాలో కష్టపడి పనిచేసే వారికి విలువలు లేవన్నారు. కష్టపడి పని చేసే వారికి టిడిపి పార్టీలో ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ 2019 నుండి 24 వరకు రైతులకు డ్రిప్పు పరికరాలు అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరులైన ప్రతి ఒక్కరికి డ్రిప్పు పరికరాలు అందాయని, మా ప్రాంత రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాం అన్నారు.అనంతరం పులివెందుల మండలం లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగాధర యాదవ్, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జెడ్పిటీసీ అభ్యర్థిగా ముద్దుకృష్ణారెడ్డి – కూటమి నుంచి అధికారిక బీఫామ్ ప్రకటన



ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండల జెడ్పిటీసీ కూటమి అభ్యర్థిగా మంటపంపల్లి గ్రామానికి చెందిన అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డిని అధికారికంగా ప్రకటిస్తూ, కూటమి భాగస్వామ్య పార్టీలైన తెలుగు దేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీలు కలిసి బీఫామ్ అందజేశాయి. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు , పుంగనూరు ఇంచార్జ్ చల్లా బాబు, రాజంపేట అబ్జర్వర్ చిట్టిబాబు సమక్షంలో ఈ ప్రక్రియ నిర్వహించబడింది.కడప జడ్పీ సీఈఓ కు చమర్తి జగన్మోహన్ రాజు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, హరి ప్రసాద్, ఆధ్వర్యంలో కూటమి తరపున ముద్దుకృష్ణారెడ్డి బీఫామ్ సమర్పించారు.ఒంటిమిట్ట మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తల కోరిక మేరకు అధిష్టానం ఈ ఎంపిక చేసినట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. ఆగస్టు 12వ తేదీన జరగబోయే జెడ్పిటీసీ స్థానిక ఎన్నికలలో ముద్దుకృష్ణారెడ్డి కూటమి అభ్యర్థిగా పోటీలో నిలుస్తారు. ఈ సందర్భంగా మంత్రి మరియు ఇంచార్జ్లు సంయుక్తంగా మాట్లాడుతూ, “ఒంటిమిట్ట మండలంలో కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ఈ విజయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కి మరియు బిజెపి నాయకత్వానికి కానుకగా అందించాలి” అని పిలుపునిచ్చారు.ఒంటిమిట్టలో టీడీపీ జెండా రెపరెపలాడేలా చేయడమే తమ లక్ష్యమని, కూటమి శ్రేణులందరూ ఐక్యంగా పనిచేయాలని నేతలు కోరారు.

## ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీకి బ్రహ్మరథం



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికలు రాజకీయం వేడెక్కించాయి. ఈ నేపథ్యంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డికి ప్రజల్లోనుంచి విశేష స్పందన లభిస్తోంది. గ్రామాల్లో ప్రచారానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడం, పార్టీలో ఉత్సాహాన్ని పెంచింది.ప్రచారంలో భాగంగా సాలబాద్, మలకటిపల్లి, రాచపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమాలు గ్రామాలను రంగులద్దిన వేడుకల వాతావరణంగా మార్చేశాయి. ప్రజలు వైయస్ఆర్‌సీపీ నాయకులను స్వాగతిస్తూ పెద్ద ఎత్తున తరలివచ్చారు. అభ్యర్థి సుబ్బారెడ్డికి మద్దతుగా నినాదాలతో గ్రామాలు మారుమోగాయి.ఈ ప్రచార కార్యక్రమాల్లో మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, కడప మేయర్ కె. సురేష్‌బాబు, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ రామ్ గోవింద్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై పార్టీ అభ్యర్థి విజయానికి పనిచేయాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అభ్యర్థి ఇరగమ్ రెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, “వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలే మా బలము. అవే మాకు విజయానికి బాటలు వేస్తున్నాయి” అన్నారు. అలాగే, వైయస్ఆర్‌సీపీ అభ్యర్థి విజయం ఖాయమని, ప్రజల స్పందన చూస్తే ఓటమికి ఎటువంటి అవకాశమే లేదన్న విశ్వాసం పార్టీ వర్గాల్లో నెలకొంది. ఉపఎన్నికల వేళ, ఒంటిమిట్ట మండలం మొత్తం వైయస్ఆర్‌సీపీ పతాకాలతో ఊపిరి పీలుస్తోంది. వచ్చే రోజుల్లో మరిన్ని బహిరంగ సభలు, ర్యాలీలతో ప్రచారాన్ని ఉద్ధిపింపజేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, నందకిషోర్ రెడ్డి,వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు టి శివారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, శివ నారాయణ, రవి రెడ్డి, మైనార్టీ నాయకుడు జాకీర్ హుస్సేన్, ఆయా గ్రామాల సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఫార్చునర్ వాహనంఒకరి పరిస్థితి విషమం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని ఉలిమెల్ల రింగ్ రోడ్డు సమీపంలో ఫార్చునర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో సతీష్ కుమార్ రెడ్డి అనే యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు సమాచా రం మేరకు పులివెందుల నగిరిగుట్ట కు చెందిన చిన్న మల్లేశ్వర రెడ్డి కుమారుడు ఇసుకపల్లి సతీష్ కుమార్ రెడ్డి తుమ్మలపల్లె యురేనియం సంస్థ ఎస్ఎంఎస్ లో ఎలక్ట్రికల్ పని చేస్తూ జీవిస్తూ ఉండేవాడు. అయితే మంగళవారం తన స్నేహితు లతో కలిసి జగనన్న కాలనీ నుంచి వంద అడుగుల రోడ్డు మార్గంలో పట్టణంలోకి వస్తుండగా రింగ్ రోడ్ వద్దకు వచ్చేసరికి ఫార్చునర్ వాహనము అతి వేగంగా వచ్చి సతీష్ కుమార్ రెడ్డి ద్విచక్ర వాహనా న్ని ఢీకొట్టింది. దీంతో సతీష్ కు తలకు తీవ్ర గాయా లతో పాటు కాలు కూడా విరిగిపోయింది. ఇది గమనించిన సతీష్ స్నేహితులు, స్థానికుల సహాయంతో సతీష్ కుమార్ రెడ్డిని ఒక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సతీష్ కుమార్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు సమాచారం. ఇదిలా ఉంటే పులివెందుల పట్టణంలో ఒక ప్రముఖ పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ కుమారుడు ఫార్చునర్ వాహనం నడుపుతున్నట్లు సంఘటనా స్థలంలో ఉన్న ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే కేసు పాఠశాల యజమాని కుమారుడిపై రాకుండా ఉండేందుకు బాధితులతో భేర సారాలు జరిపినట్లు సమాచారం. అంతేకాకుండా ఆ సమయంలో డ్రైవర్ వాహనాన్ని నడుపుతున్నట్లు పోలీసులకు తప్పుడు సమాచా రం ఇచ్చినట్లు బాధిత బంధువులు తెలిపారు. ఈ విషయమై దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జర్నలిస్టులందరికీ నూతన అక్రిడిడేషన్లు వెంటనే మంజూరు చేయాలి

### ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ నూతనంగా అక్రిడేషన్లు వెంటనే మంజూరుతో పాటు ప్రమాద బీమా పాలసీని వెంటనే అమలు చేయాలని ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డిమాండ్ డే కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్వి రమణ మాట్లాడుతూ ఆనవాయితీగా జర్నలిస్ట్ ల కు ఇస్తున్న ఆక్రిడిడేషన్ ల మంజూరు విషయంలో ప్రభుత్వం ఎందుకు ఇన్ని వాయిదాలు వేస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి 16 మాసాలు కావస్తున్నప్పటికీ నూతన అక్రిడిడేషన్ లను మంజూరు చేయకపోవడం చాల బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రిడిడేషన్ లు, ప్రమాద బీమా పాలసీ తో పాటు జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సమాచార శాఖ కమిషనర్, మంత్రి పార్థ సారథి, చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడాయూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం పలు మార్లు స్వయంగా కలసివిన్నవించినప్పటికి పలితం లేదని ఆయన అన్నారు. నూతన అక్రిడిడేషన్ లను మంజూరు చేయకపోవడంతో జర్నలిస్టుల ప్రదర్శన అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో పై సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డి ఏ ఓ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. మోహన్ రెడ్డి, యూనియన్ జిల్లా కోశాధికారి దారివేముల బాబి, జిల్లా కమిటీ సభ్యులు జి. రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు వేలుదండ సుబ్రమణ్యం యూనియన్ నాయకులు ఎస్ కె మహబూబ్ సుభాని, బి. సుబ్బారావు, డి. జగన్ మోహన్ రెడ్డి, ఎస్కెబషీర్, వేసపోగు రాజు, మల్లికార్జున రెడ్డి, బుదాల సురేష్, ఎస్ కె కరీం, ఎస్ కె ఖలీల్, ఎస్ కె. షౌకత్, వెంకట్, ముకుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా నేడు మార్కాపూర్ పట్నంలోని డ్రైవర్స్ కాలనీలో మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి తాము సహకరిస్తామని మీరందరూ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలని కోరడం జరిగింది. అయితే ఈరోజు స్థానిక డ్రైవర్స్ కాలనీలో ఒక నిరుపేద ఇంటికి వెళ్లి వాళ్ల పరిస్థితిని చూసి చెల్లించి పోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కుటుంబానికి బాసటగా ఉండాలని భావించి వారి ఆర్థిక పరిస్థితులు, కుటుంబవ్యవహారాలుఅడిగితెలుసుకున్నారు. కాంగ్రెస్ నేతలు ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం అయిపోయిన తర్వాత జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి ఆ కుటుంబానికి కావలసిన నిత్యవసర సరుకులు, 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. తన దాతృత్వంతో ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన షేక్ మహబూబ్ వలి నీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. షేక్సైదాఅభినందించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ యూసుఫ్, బిలాల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పప్పు ధాన్యాల పంటలపై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆత్మ ఒంగోలు వారి సౌజన్యంతో గజ్జలకొండ గ్రామంలో మండల వ్యవసాయాధికారిని కే. బుజ్జి బాయ్ పప్పు ధాన్యాలు అయినటువంటి పెసర, కంది, మినుము, సెనగ విత్తనాల విత్తన శుద్ధిని డెమో ద్వారా రైతులకు చూపించడం జరిగినది. 1 కేజీ విత్తనాలకి 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి ని కలిపి విత్తన శుద్ధి చేయడం ద్వారా పంట తొలి దశలో ఎండు తెగులు రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. అంతేకాకుండా 1 కేజీ ట్రైకోడెర్మాను 100 కేజీల పశువుల ఎరువు మరియు 10 కేజీ ల వేప చెక్కతో కలిపి భూమిలో వేయడం వల్ల భూమి ద్వారా సంక్రమించే చీడపీడలను అరికట్టవచ్చని తెలియజేశారు. రసాయన మందులు అయినటువంటి ఇమిడా క్లోప్రిడ్, మోనోక్రోటోపాస్ 1 కేజీ విత్తనానికి 3గ్రామ్స్ చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. అంతేకాకుండా రైజోబియంతో విత్తన శుద్ధి చేసుకోవడం వలన నత్రజని స్థిరీకరణ అధికంగా జరుగుతుంది . దీని వలన తర్వాత వేసే పంటకు కూడాఈనత్రజనిఉపయోగపడుతుందని తెలియజేశారు. కావున రైతులు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలి అని తెలియజేశారు. కొన్ని రకాల శిలీంద్ర వ్యాధుల నుండి పంటను రక్షించుకోవచ్చు అని తెలియజేశారు. అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ అయినా వాణి గారు విత్తన శుద్ధి వల్ల కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రిలో ఉచిత అంబులెన్స్ సేవలు..!



ప్రజాభూమి, చంద్రగిరి:

పేద ప్రజలకు చేయూతను అందించాలన్న ఆశయంతో తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి మరో ఉచిత సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి రుయా ఆసుపత్రిలో ఉచిత అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇందుకోసం సిద్ధం చేసిన నూతన అంబులెన్స్ ను తుడా ఛైర్మెన్ పరిశీలించారు. రూయ ఆసుపత్రి లో రోగులకు ఉచితంగా అంబులెన్స్ సేవలను అందిస్తున్నామని ఈ సేవలను ఆసుపత్రికి వచ్చేవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరో 3రోజుల్లో ఉచిత అంబులెన్సు సేవలు అందుబాటులోకి వస్తాయాన్నారు తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.

## ఒంగోలులో "సారధ్యం" పర్యటన విజయవంతం చేయాలి

### బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి విజ్ఞప్తి

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం ఒంగోలు: ఈ నెల 7న ప్రకాశం జిల్లాలో జరగనున్న "సారధ్యం" రాష్ట్ర పర్యటనను విజయవంతం చేయాలనీ బీజేపీ రాష్ట్ర నాయకులు డా. ఏలూరి రామచంద్రారెడ్డి పార్టీ శ్రేణులను కోరారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పీవీఎన్ మాధవ్ మొదటిసారిగా జిల్లాకు వస్తున్న ఈ సందర్భంగా, ఆయన పర్యటనను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామని డా. ఏలూరి తెలిపారు. సారధ్యం పర్యటనలో భాగంగా ఒంగోలులో భారీ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో బీజేపీ కార్యకర్తలు, హిందూ బంధువులు విశేషంగా పాల్గొనాలని కోరారు. అనంతరం నిర్వహించనున్న కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ప్రతీ కార్యకర్త పాల్గొని, బీజేపీ అభివృద్ధి ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## మోసగాళ్లలో నెంబర్ వన్ చంద్రబాబుమోసపూరిత హామీలతో అధికారం

### చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజా భూమి, రామచంద్రపురం






'అమ్మా.. ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలు అన్నీ అమలవుతున్నాయా..? ఆయన చెప్పిన సూపర్ సిక్స్‌లో ఒక్కటైన అమ్మకువందనం అందరికీ అందిందా...? ప్రతినెలా ఆడబిడ్డ నిధి కింద ఇస్తామన్న రూ.1500 లు ప్రతి నెలా ఇస్తున్నారా..? 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా..? నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చేంత వరకు ప్రతి నెలా రూ.8 వేలు నిరుద్యోగ బృతి కింద ఇస్తామని చెప్పారు.. ఎవ్వరికైనా ఇచ్చారా..? ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు ? అందరికీ వచ్చాయా ? ఉచితంగా బస్సుల్లో ఎక్కడికైనా వెళ్లొచ్చన్నారు.. ? ఆ అవకాశం కల్పించారా ?" అంటూ గత ఎన్నికల్లో చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై తిరుమలనగర్ వాసులను చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆరా తీశారు. ప్రజలందరి ముందు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట కింద ఉన్న ప్రైవేటు కల్యాణ మండపం లో మంగళవారం'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రావడానికి అడ్డమైన అబద్ధాలు అన్నీ చెప్పారని, అది నిజమన్న విషయం ఈ ఏడాది పాలనలో అర్థమైందని చెప్పడంతో అక్కడి వాసులు అందుకు అంగీకరించారు. చంద్రబాబు వంటి నమ్మకద్రోహి, నయవంచకుడు ఈ ప్రపంచంలోనే లేరన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. జగనన్న అందించే సంక్షేమ పథకాలను అలాగే కొనసాగిస్తానని, అంతకంటే రెండింతలు అదనంగా ఇస్తానన్న చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. కూటమి పార్టీల నేతలు మీ ఇళ్ల వద్దకు వచ్చినపుడు నిగ్గదీసి అడగాలన్నారు. చంద్రబాబుకు ఓట్లు వేసినందుకు తమకు తగిన శాస్తి జరిగిందని కాలనీ వాసులు వాపోయారు. అంతకుముందు స్థానిక పార్టీ నేతలు మాట్లాడుతూ కరోనా వంటి కష్టసమయంలో అందరినీ కాపాడిన చెవిరెడ్డిని అక్రమ కేసుల్లో ఇరికించి కట, కటాలపాలు చేశారన్నారు. చెవిరెడ్డి అక్రమ అరెస్టును అందరూ ఖండించాలన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను, ప్రశ్నించే గొంతులను నులిమేస్తున్నారని ఆరోపించారు. జగనన్న నాయకత్వంలో ఈ కూటమి ప్రభుత్వం కుట్రలను భగ్నం చేసేంత వరకు పోరాడుతామని, అందుకు మీరంతా వెన్నుదన్నుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎద్దల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి ఢిల్లీ రాని భాను కుమార్ రెడ్డి, తిరుపతి రూరల్ ఎంపీపీ చంద్రమోహన్ రెడ్డి, సర్పంచ్ మురగయ్య, నాయకులు దామోదర్ రెడ్డి, యోగానంద రెడ్డి, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పంటల సాగుకు రైతులను సన్నద్ధం చేయడంలో భాగంగా మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంతేబిదనూరు, బేవినహళ్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి సురేంద్రనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న, కంది పంటల్లో తీసుకోవాల్సిన సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. అంతే కాకుండా అన్నదాత సుఖీభవ -పి. యం. కిసాన్ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 7 వేలు రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. వీటికి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే రైతు సేవా కేంద్రం నందు సంప్రదించాలని తెలియచేశారు. ఉద్యాన శాఖ అధికారి మహేష్ నాయక్ మాట్లాడుతూ, వివిధ పండ్ల తోటలు, పూలతోటలు సాగుకు ప్రభుత్వ రాయితీలు ఇవ్వడం జరుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పుష్పలత, రైతు సేవా కేంద్రం సిబ్బంది చంద్ర శేఖర్, రైతులు శ్రీరాములు, అంజినప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి-విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఐ నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్




వినియోగదారులను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉన్న విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం హిందూపురం పట్టణంలోనిసదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ తో గత ప్రభుత్వం ఒప్పందం చేసుకొని రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారాన్ని మోపడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలిపారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టండని పిలుపునిచ్చిన నారా లోకేష్ స్మార్ట్ మీటర్ల ను రాష్ట్రంలో బిగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ స్మార్ట్ మీటర్ల పేరుతో దాదాపు రూ.13 వేల కోట్ల ప్రజలపై భారాన్ని మోపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ అవినీతి, అక్రమాలను సిపిఐ గతంలో బయటపెట్టిన వాటిని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం తిరిగి అదే కంపెనీతో స్మార్ట్ మీటర్లు ఒప్పందం కొనసాగించడం సరైనది కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష, సిపిఐ కార్యవర్గ సభ్యులు సమీవుల్లా, అన్సార్, శ్రీనివాసులు, ముత్యాలప్ప, చాంద్ భాషా, నౌషాద్, సురేష్, జబీవుల్లా, సిపిఐ కార్యకర్తలు అంజి, అల్లబకాష్, రాఘవేంద్ర, నూరు, షబ్బీర్, వెంకటరాముడు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఒంటిమిట్టలో ఘన స్వాగతం

### ఉప ఎన్నికల అభ్యర్థి ఖరారు నిమిత్తం పర్యటన

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్టలో మంగళవారం ఉదయం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. రానున్న జడ్పీటీసీ ఉప ఎన్నికలలో అభ్యర్థిని ఖరారు చేయడంలో భాగంగా ఆయన పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన్ను స్థానిక బస్టాండ్ కూడలిలో గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జ్ చమ్మర్తి జగన్మోహన్ రాజు, హరి ప్రసాద్, ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకటయ్య తదితరులు హాజరయ్యారు. అనంతరం స్థానిక హరిత హెూటల్‌లో జరిగిన సమావేశంలో మంత్రి, నామినేషన్ వేసిన అభ్యర్థులతో సమావేశమయ్యారు. "బి ఫారం ఎవరికి వచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేయాలి. పార్టీ క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. కూటమి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. ఈనెల 12న జరగబోయే ఉప ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నరసింహారెడ్డి విందు కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల ఉపాధ్యక్షుడు బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి, ముద్దు కృష్ణ రెడ్డి, మామిళ్ల ఈశ్వరయ్య, ఎంపీటీసీ సుంకేసుల భాష, అంగదాల వెంకటసుబ్బయ్య, పామూరి సుబ్రహ్మణ్యం, బాల మునయ్య, డాక్టర్ జిలాని భాష, నడింపల్లి మౌలాలి, డాక్టర్ కృష్ణ, పత్తి సుబ్బరాయుడు, ఎంవి వెంకటరమణ, కత్తి చంద్ర, రోశయ్య, అయ్యవారయ్య, ఫిష్ రమణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా ముగిసిన రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవం

ప్రజాభూమి, చంద్రగిరి: (తిరుపతి)



మూడు రోజుల పాటు జరిగిన రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవాలు మంగళవారం పురుషుల యువజన సమ్మేళనంతో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన భారతీయ విద్యా భవన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ ఆధ్యాత్మికత మనసులోని అంతరాలకు తీసుకుని వెళుతుందని అన్నారు. భారతీయ సంస్కృతి సనాతనమైనదని, అందరూ కలసి జీవించాలని అది చెబుతుందని గుర్తు చేశారు. ప్రకృతిని కాపాడుకుంటూ, జంతువులను ప్రేమించాలని అన్నారు. జంతువులు దేవుళ్ళ వాహనాలని తెలిపారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతల గురించి రామకృష్ణ మిషన్ అనేక పుస్తకాలు ప్రచురించాయని అన్నారు. ధ్యానం చేసి మనస్సును జయించ వచ్చునని తెలిపారు. దీనికి ముందు తిరుపతి రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి సుకృతానందజీ మాట్లాడుతూ ఆశ్రమ కార్యక్రమాలు దేశ వ్యాప్తంగానే కాకుండా శ్రీలంక, బంగ్లాదేశ్ లలోనూ జరుగుతుంటాయని చెప్పారు. 1893లో చికాగో సమావేశంలో వివేకానంద మాట్లాడుతూ అక్కడి వారిని ఉద్దేశించి 'సిస్టర్స్ అండ్ బ్రదర్స్ ఆఫ్ అమెరికా' అనడంతో అక్కడి సభ కరతాల ధ్వనులతో మారు మోగిందని అన్నారు. భారత దేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే మిగిలి పోయిందని, దీనికి కారణం సమైక్యత లేక పోవడమేనని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్వీ ఆయుర్వేద కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, నెల్లూరు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి హృదానందజీ, విజయవాడ ఆశ్రమ సహాయ కార్యదర్శి స్వామి శితికంఠనందజీ ప్రసంగించారు. వివిధ విద్యాలయాలు నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

## చినబాబు ఆధ్వర్యం లో విద్యా సామాగ్రి పంపిణీ

ప్రజా భూమి, రామచంద్రపురం



తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, తిరుపతి రుయా ఆసుపత్రి అభివృధి కమిటీ మాజీ వర్కింగ్ చైర్మన్ చినబాబు ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలం కమ్మపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ లు, తదితర విద్యాసామాగ్రిని అందించడం జరిగింది. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నాలుగు గోడల మధ్యన నిర్మితమవుతుందన్న విజ్ఞుల మాటను సార్థకం చేయాల్సిన బాధ్యత విద్యార్థులు, ఉపాధ్యాయుల మీద ఉందని విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల తో చదువుకొని గొప్ప సంకల్పాన్ని ఎంచుకుని దేశ భవిష్యత్తుకు ఉత్తమ వారసులుగా ఎదగాలని పిల్లల్ని ఉద్దేశించి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్ నాయుడు, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ దేవరాజులు, స్థానికులు ఉమానాయుడు, కిషోర్ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు భాను, ఉపాధ్యాయుడు ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677